# త్వరితగతిన భూసేకరణ పూర్తి చేయాలి



మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు 16లో..




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 27, నవంబర్, 2022 16 పేజీలు


## తప్పు మీద తప్పు

# కలెక్టర్ ఆదేశాలకు తుప్ప



- తప్పు చేయడంలో తగ్గేదేలేదట
- పైసలిస్తే ఏపాపానికైనా సిద్ధం
- మామూళ్ళ మత్తులో పాపాల భైరవుడు
- సొసైటీల మాటున కలెక్షన్ల జోరు
- చీలిక వివాదాల్లో డిసిఓకార్యాలయం
- నిబంధనలకు విరుద్ధంగా ద్విసభ్యత్వాలు
- ఫిర్యాదు నేపధ్యంలో కంగారు
- రెవెన్యూ ఉద్యోగికి హుటాహుటిన పిలుపు
- అవినీతి కింగ్ దందాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి.



ప్రభాతవార్త ప్రతినిధి, ములుగు:

కలెక్టర్ ఆదేశాలు ఇస్తే ఏంటి...? సొమ్ములు వచ్చే ఏపనినైనా వదులుకునే ప్రసక్తే లేదనే నినాదంతో ముందుకు సాగుతున్నారు ములుగు డిసిఓకార్యాలయంలోని అవినీతి బృందం. మామూళ్ళ మత్తులో నైతిక దిగజార్చుకుంటున్న ప్రభుద్దులు వసూళ్ళే లక్ష్యంగా సాగిస్తున్న దందా జిల్లా ఉన్నతస్థాయి అధికారి పనితీరును సైతం ప్రశ్నార్ధకంలో పడేస్తున్న పరిస్థితి నెలకొంది.ఇసుక సొసైటీల ఏర్పాటుకు సంబంధించి నిబంధనలు అతిక్రమించరాదంటూ జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నా డిసిఓ కార్యాలయం మాత్రం వాటిని ఏమాత్రం ఖాతరుచేయకపోవడం చర్చనీయాంశంగా మారింది.

2లో..



## వైకుంఠం పేరుతో

# శఠగోపం

- పుట్టగొడుగుల్లా ఫామ్ హౌస్‌లు
- నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్‌లు
- నిండా మునుగుతున్న కొనుగోలుదారులు

రఘునాథపల్లి, ప్రభాతవార్త :

భూలోక వైకుంఠం పేరుతో రంగు రంగుల బోర్డులతో సరికొత్త రియల్ వ్యాపారం జోరుగా సాగుతోంది. వ్యవసాయ భూములను ఫామ్‌హౌజ్‌లుగా మార్చేసి కొనుగోలు దారులకు శఠగోపం పెడుతున్న వైనాలు మండలంలో నానాటికీ పెరిగిపోతున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫామ్ ల్యాండ్‌కు రిజిస్ట్రేషన్‌లు లేకపోయినా ఇంటి నెంబర్లతో అంటగడుతూ కొనుగోలు దారులను నిండా ముంచుతున్నారు. 16లో..

## ఓటరు జాబితా రూపకల్పనలో

# అప్రమత్తంగా ఉండాలి

ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రంను పరిశీలించిన కలెక్టర్



16లో..

భూపాలపల్లి, ప్రభాతవార్త

జిల్లాలో ఓటరు జాబితాను ఎలాంటి చిన్న పొరపాటు సైతం జరగకుండా అప్రమత్తంగా తయారు చేయాలని కమీషన్ నిభందనలను తప్పకుండా పాటించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు.

వివరాలు 2 లో..

## ఏనిమిదేండ్ల కేసిఆర్ పాలనలో ప్రజలకు

# గుండుసున్నా



- ఆశీర్వదించండి రాజన్న పాలనను కొనసాగిస్తా
- తెలంగాణ వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల

నల్లబెల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త:

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు ముఖ్యమంత్రి అయిన కేసిఆర్, టిఆర్ఎస్ ప్రభుత్వం 8 ఏండ్ల పాలనలో ప్రజలకు చేసింది ఏమి లేదని వైఎస్ఆర్ పార్టీ తెలంగాణ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. ప్రజా ప్రస్థానం కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని బోల్లోనిపల్లికి షర్మిల రాగానే అక్కడి ప్రజలకు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు.

# తప్పు మీద తప్పు...

(మొదటి పేజీ తరువాయి..)

ఇసుక సొసైటీలను చీల్చడంద్వారా సొమ్ములను బాగా గడించవచ్చుననే కుటిల పన్నాగాలతో ఏజెన్సీలో వివాదాలకు కారణం అవుతున్న డిసిఓ కార్యాలయంలోని అవినీతిపరుల అనైతిక వ్యవహారం మరొకటి వెలుగులోకి వచ్చింది. జిల్లాలోని వెంకటాపురం మండలాన్ని అడ్డాగా చేసుకొని డిసిఓ కార్యాలయంలోని అవినీతి'కింగ్' చేస్తున్న అరాచకాలు తారస్థాయికి చేరుకుంటున్నాయి. ఇప్పటికే నూగూరు వెంకటాపురం మండలంలోని వీరభద్రవరంలో దొడ్డిదారిలో చేసిన ఓ రెండు సొసైటీలకు సంబందించిన వివాదం చల్లారక ముందే మరో దొడ్డిదారి సొసైటీ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.

వెంకటాపురం మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో ఓ రెవెన్యూ ఉద్యోగి నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఇసుక సొసైటీ నిబందలకు విరుద్ధంగా చేసారంటూ తాజాగా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు వెల్లడంతో డిసిఓ కార్యాలయ అవినీతిదందా మరోసారి తెరపైకి వచ్చింది. రెవెన్యూ ఉద్యోగి నేతృత్వంలో ఏర్పాటైన ఆ సొసైటీలోని అనేకమంది సభ్యులు అప్పటికే రామచంద్రాపురం గ్రామంలో ఉన్న మరో సొసైటీలో సభ్యులుగా ఇప్పటికీ ఉన్నప్పటికీ డిసిఓ ఆ సొసైటీకి గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంపై అనేక అనుమానాలకు తావిస్తోంది. కేవలం మామూళ్ళకు కక్కుర్తిపడి ఆ కార్యాలయంకు చెందిన అవినీతిగ్యాంగ్ ద్విసభ్యత్వ సొసైటీలు నిబందలకు విరుద్ధం అయినప్పటికీ వాటిని అతిక్రమించి మరీ రెవెన్యూఉద్యోగికి కొమ్ముకాయడంపై సాక్షాత్తూజిల్లా కలెక్టర్ దృష్టికి వెల్లడంతో ఈ వ్యవహారానికి ప్రాధాన్యత నెలకొంది. డిసిఓ చర్యలపై అప్పట్లోనే మొదటినుండి ఉన్న సొసైటీ వ్యతిరేకించి ఫిర్యాదు చేసినా సదరు అధికారులు పట్టించుకోకుండా దొడ్డిదారిలో సొసైటీని చేయడంవెనక లక్షల్లో చేతులుమారి ఉంటాయనే అభిప్రాయాలు ఇక్కడ వ్యక్తమౌతున్నాయి.

### పైసలిస్తే ఏపనైనా....

మాకు నైతిక విలువలు లేవు...పైసలు వచ్చే పనిఉంటే చాలు ఏదైనా చేసేస్తాం అనే తరహాలో వ్యవరిస్తూ పోతున్న ములుగు డిసిఓ కార్యాలయంలోని అవినీతి పరులు తమ తప్పులు ఒక్కొక్కటీ వెలుగులోకి వస్తుండటంతో అంతర్మధనంలో పడ్డారు. దొడ్డిదారిలో చేసిన సొసైటీలపై చర్యలుతీసుకోకపోతే మరింత ప్రమాదం జరిగే అవకాశం ఉందనే భావనలో ఉన్న అవినీతి పరులు వాటిపై అనర్హత వేటువేస్తేనే మంచిదనే అభిప్రాయాన్ని సంబందిత అధికారి దృష్టకి తీసుకెళ్ళే ప్రయత్నం చేసేందుకు సిద్ధం అవుతున్నట్లుగా సమాచారం.

### రెవెన్యూ ఉద్యోగికి పిలుపు

వెంకటాపురం మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో నిబందనలకు విరుద్ధంగా ఏర్పాటైన ద్విసభ్యసొసైటీ వ్యవహారంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు వెల్లడంతో డిసిఓ కార్యాలయంలో అలజడి మొదలైంది. పదేపదే తమ అవినీతిపై కలెక్టర్ ఫిర్యాదులు వెలుతుండటంతో అసహనంతో ఉన్న అవినీతి కింగ్ వెంటనే రెవెన్యూ ఉద్యోగికి ఫోన్‌చేసి హుటాహుటిన రమ్మని పిలుపు నివ్వడంతో సదరు రెవెన్యూ ఉద్యోగి ఆ విషయాన్ని ఊరంతా టాంటాం చేస్తూ డిసిఓ కార్యాలయానికి వెల్లారట. సొసైటీల విషయంలో ఆరోపణలు వస్తే ఆ సొసైటీకి చెందిన ఆదివాసీల ద్వారా వివరాలు తెలుసుకోవాల్సిన అధికారులు రెవెన్యూ ఉద్యోగికి ఫోన్‌చేసి రమ్మనడమే అడ్డదారి వ్యవహారాలకు సంబందించిన వాస్తవికతను ప్రస్ఫుటం చేస్తోంది. ఒకవేళ రెవెన్యూ ఉద్యోగిని అవినీతి కింగ్ రమ్మనా రహ్యంగా వెల్లాల్సిన ఆ ఉద్యోగి డిసిఓ కార్యాలయంలో అధికారి తనచెప్పుచేతల్లోనే ఉన్నాడనే గొప్పను తెలియజేయడంకోసం చేసిన ప్రచారం డిసిఓ కార్యాలయంపై వస్తున్న ఆరోపణల్లో వాస్తవం ఉందనే విషయాన్ని నిజం చేస్తోంది.

# ఏనిమిదేండ్ల కేసిఆర్ పాలనలో ప్రజలకు గుండుసున్నా

(మొదటి పేజీ తరువాయి..)

అనంతరం పాదయాత్ర ద్వారా రామతీర్ధం, శనిగరం గ్రామాల మీదుగా నల్లబెల్లి గ్రామానికి చెందిన షర్మిల బస్టాండు కూడలిలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఆమె శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మహిళలతో, గ్రామస్తులతో పలు సమస్యలపై మాటా మంక్తి పంచుకున్నారు. అనంతరం సమస్యలను అడిగిన గ్రామస్తులతో ఆమె మాట్లాడుతూ గత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో ప్రజలకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందాయని నేడు ఆ పథకాలకు చిరునామా లేకుండా చేసిన ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రజలకు ఒరగబెట్టింది ఏమి లేదని ఆమె పేర్కొన్నారు. పలు సమస్యలను మండల ప్రజలు షర్మిల దృష్టికి తీసుకుపోవడంతో ఈ గ్రామ వాసి స్థానిక ఎమ్మెల్యే ఏమ్ చేస్తున్నారని ఆమె సూటి ప్రశ్న వేశారు. తనను ఆశీర్వదిస్తే తన తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలన ఏ విధంగా కొనసాగించాడో మీ బిడ్డగా అదేవిధంగా కొనసాగిస్తానని ఆమె మండల ప్రజలకు హామి ఇచ్చారు. తన తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఫీజు రియంబర్స్‌మెంట్ ఉద్యోగాల రూపకల్పన రైతులకు సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు అందించడంతో పాటు ఏక కాలంలో రైతులకు రుణమాఫీ చేశాడని ఆమె గుర్తు చేశారు. ప్రస్తుత కేసిఆర్ కుటుంబ పాలనలో రైతులకు అందే 42వేల సబ్సిడీ రూపాయలు రాకుండా చేసి కేవలం 5వేల రూపాయల రైతుబందు పథకాన్ని అందించి రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. వైఎస్ఆర్ పాలనలోనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందే తప్పా టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఏవిధంగా అభివృద్ధి చెందలేదన్నారు. మండలంలోని నీటి వసతి, రోడ్ల వసతి లేకపోవడం స్థానిక ఎమ్మెల్యే చేతకాని తనమే అని ఆమె ఎద్దేవ చేశారు. రాభోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని ఆమె పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉండి ప్రజా సమస్యలపై ప్రశ్నించాల్సిన బిజెపి, కాంగ్రెస్ పార్టీల నాయకులు ముందుకు సాగకపోవడం దురదృష్టకరమన్నారు. ఏదేమైనప్పటికి తనను ఆశీర్వదిస్తే తప్పనిసరిగా ఇంట్లో అర్హులైన అందరికి పెన్షన్ అందించడంతో పాటు సంక్షేమ పథకాలను అందజేస్తానని ఆయన హామి ఇచ్చారు. అనంతరం మండల కేంద్రం నుండి కొండాయిల్‌పల్లి గ్రామానికి వెళ్లిన షర్మిల అక్కడనే బస చేశారు. ఆదివారం ఉదయం అక్కడి నుండి నర్సంపేట మండలం రాంనగర్ మీదుగా పాదయాత్ర కొనసాగుతుందని హన్మకొండ, వరంగల్ జిల్లాల పార్టీ ఇన్‌చార్జి నాడెం శాంతికుమార్ పేర్కొన్నారు.





# ఆదివాసీ, గిరిజనులకు అందుబాటులో అన్ని రకాల వైద్యసేవలు

**భద్రాచలం ప్రభాతవార్త:**

ఏజెన్సీ మండలాల్లోని మారుమూల గిరిజన గ్రామాలలో నివాసం ఉంటున్న ఆదివాసీ గిరిజన కుటుంబాలకు అన్ని రకాల సౌకర్యాలతో వైద్యం అందించడానికి భద్రాచలంలోని ఏరియా ఆసుపత్రిలో అన్ని వసతులు కల్పించడం జరుగుతుందని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతం పోట్రూ అన్నారు. శనివారం సాయంత్రం భద్రాచలం ఏరియా ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి వివిధ వార్డులను ఆయన పరిశీలించారు. అంతకుముందు గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేసే రూ.30లక్షల వ్యయంతో అధునాతన సౌకర్యాలతో ఏర్పాటు చేసిన స్కానింగ్ సెంటర్‌ను, రూ. 3.15 లక్షల వ్యయంతో నిర్మించిన ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం రూ.16.50 వేల వ్యయంతో కొత్తగా మరమ్మతులు చేస్తున్న రక్తనిధి కేంద్రం, లాబరేటరీ, అలాగే రూ.28 లక్షలతో నిర్మిస్తున్న వంట షెడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆసుపత్రిలో వైరింగ్ ఎక్కడపడితే అక్కడ కనిపిస్తున్నందున వాటికి బాక్కులు ఏర్పాటు చేయాలని, రక్తనిధి కేంద్రం, లాబరేటరీ మరమ్మతులప్పుడు ఫ్లోరింగ్ పాడు కాకుండా చూడాలని, పనికిరాని వస్తువులు ఏమైనా ఉంటే పది రోజుల్లో తీయించాలని, ఆసుపత్రి పర్యవేక్షకుడు రామకృష్ణకు సూచించారు. ఆర్ఓ ప్లాంట్ నుండి నీరు వృదా కాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అందుకు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని అన్నారు. అనంతరం మోగా సెంటర్, అల్ట్రా స్కానింగ్ గది పరిశీలించారు. వంట షెడ్డు నిర్మాణం తొందరగా పూర్తి కావాలని, అవసరమైతే వంట షెడ్డు పక్కనే మెడికల్ స్టాఫ్‌కు శిక్షణ ఇవ్వడానికి ప్రత్యేకమైన హాలు కేటాయించుకోవాలని ఆయన అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మాత్రం వైద్యం అందించే విషయంలో ఎటువంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా అన్ని రకాల వైద్యం అందించి ఆసుపత్రిపై నమ్మకం ఉండేలా డాక్టర్లు, సిబ్బంది రోగుల పట్ల మర్యాదగా ఉండాలని అన్నారు. ఏరియా ఆసుపత్రి డాక్టర్లు సౌజన్య, ఐటీడీఏ ఇంజనీరింగ్ విభాగం టిఏ శ్రీనివాస్, డిఈ హరీష్, పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ రామానుజవరం విద్యార్ధి

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్26:*



రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్‌కు మణుగూరు మండలం రామానుజవరం జడ్పీఎస్ఎస్ విద్యార్ధి దేశబోయిన సందీప్ ఎంపికయ్యారు. ఈ నెల 24 నుంచి 26 వరకు ఇల్లందులో జరిగిన జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ పోటీల్లో రామానుజవరం జడ్పీఎస్ఎస్ విద్యార్థి దేశబోయిన సందీప్ ప్రదర్శించిన అరటి గుజ్జుతో కాగితం తయారీ నమూన రాష్ట్ర స్థాయికి ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరామశర్మ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా గైడ్‌గా వ్యవహరించి ఈసం అనితను, విద్యార్థి దేశబోయిన సందీప్‌ను మణుగూరు తహసీల్దార్ కె.నాగరాజు, సర్పంచ్ సతీష్, స్కూల్ ఛైర్మన్ భాస్కర్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అభినంధించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సైన్స్‌ఫెయిర్‌లో సూర్యప్రకాష్‌కు ప్రథమ బహుమతి

*చంద్రుగొండ, నవంబర్ 26 - ప్రబాతవార్త:*



జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో అడ్వాన్స్‌మెంట్ ఇన్ ఇన్ఫర్మేసన్ టెక్నాలజీ అంశంలో విద్యార్థి సూర్యప్రకాష్ ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర రవాణాశాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చేతుల మీదుగా బహుమతిని అందుకున్నారు. ఇల్లెందులో జరిగిన ఈ సైన్స్ ఫెయిర్‌లో తమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థికి ప్రథమ స్థానంలో నిలవడం సంతోషంగా ఉందని హెచ్ఎం ఉండేటి ఆనందకుమార్ చెప్పారు. డీఈవో సోమశేఖరశర్మ, ఎంఈవో సత్తెనరపల్లి సత్యనారాయణ, ఉపాధ్యాయులు అభినందించారు.

## వికాస తరంగిణి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:*



భద్రాచలం జియర్‌మఠంలో వికాసతరంగిణి ప్రాంతీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ జియర్‌స్వామి వారి ఆశ్రమం నుండి రాష్ట్ర అధ్యక్షురాలు అనితారెడ్డి, రాష్ట్ర బాధ్యులు బుస్సిమాస్టర్ ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. వారు ప్రస్తుతం వికాస తరంగిణి సంస్థ ద్వారా వైద్య శిబిరాలు, క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, పశువైద్య శిబిరాలు, ఇంకా వరద ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలు, విద్యార్థులను ప్రోత్సహించుట, అన్నదాన కార్యక్రమాలు చేస్తున్నాం కానీ ఇప్పుడు ప్రజ్ఞ, యువ వికాస్ ద్వారా యువతలో భక్తి సేవా పెంచడం, సంస్కారం నేర్పించడ, మహిళా ఆరోగ్య పరిరక్షణ, ఎటువంటి పరిస్థితుల్లోనూ ధైర్యం కోల్పోకుండా సమస్యలను ఎదుర్కోవడం తదితర అంశాల మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి మతి కమలారాజశేఖర్ అధ్యక్షతన వహించారు. కార్యదర్శి రంగారెడ్డి, ట్రేసరార్ నాగేశ్వరరావు, బాధ్యులు తులసి దాస్, డాక్టర్ జయభారతి, మాధవరెడ్డి, రోజా, మని, పురుషోత్తం, 100 మందిపైగా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత చేప పిల్లలు విడుదల చేసిన ఎమ్మెల్యే, జడ్పీచైర్‌పర్సన్

శాయంపేట, నవంబరు26 ప్రభాతవార్త :



మండలంలోని జోగంపల్లి గ్రామంలో చలివాగు తూము వద్ద చలివాగులో రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల భవితవ్యం, ఆర్థికంగా ఎదగడం కొరకు అందిస్తున్న ఉచిత చేప పిల్లలను శనివారం ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, వరంగల్ జడ్పీచైర్‌పర్సన్, భూపాలపల్లి జిల్లా తెరాస పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతిరెడ్డి విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ కులవృత్తులు చేసుకుని జీవించే వారు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రతీ కులవృత్తులను ప్రోత్సహిస్తున్నారన్నారు. అందులో భాగంగా ముదిరాజ్ సోదరులకుఉచిత చేప పిల్లలను అందిస్తున్నారన్నారు. చలివాగు ప్రాజెక్టులోనిరంతరం నీరు ఉంటుందని, ఈ ప్రాజెక్టు మీద ఆధారపడి జీవిస్తున్న ప్రతీ ముదిరాజ్ కులస్తులు ప్రతీ ఒక్కరు సభ్యత్వ నమోదు చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా మత్స్యశాఖ అధికారులను త్వరితగతిన సొసైటీ ఎన్నికలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో శాయంపేట మండల ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రపంచానికే తలమానికం భారత రాజ్యాంగం

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు26 ప్రభాతవార్త :



ప్రపంచ దేశాలన్నింటిలో సర్వసత్తాక ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యాంగంగా పేరుగాంచిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు అన్నారు. శనివారం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాలలోని రాజనీతిశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి రాజనీతి శాస్త్ర విభాగం అధిపతి వీరస్వామి అధ్యక్షత వహించగా ఆచార్య హనుమంతు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ సంజీవ్, డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోద్, డాక్టర్ శేషు, డాక్టర్ హరికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పీహెచ్‌డీ ఎంట్రెన్స్ పరీక్షలు ప్రశాంతం

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు26 ప్రభాతవార్త :



రెండవ రోజు పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం వీసీ ఆచార్య టి.రమేష్, రిజిస్ట్రార్‌ఆచార్య టి.శ్రీనివాసరావు, ఆచార్య వి.రామచంద్రం, ఆచార్య బన్న ఐలయ్యతో కలిసి పరిశీలించారు. నేడు మైక్రోబయాలజి, ఫిజిక్స్, స్టాటిస్టిక్స్, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, టూరిజం మేనేజ్మెంట్, కంప్యూటర్‌సైన్స్ అండ్ ఇంజనీరింగ్, బయోటెక్నాలజీ, గణితం, జంతుశాస్త్రం, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, ఫిజికల్ ఎడ్యుకేషన్ జరిగాయి. ఉదయంసెషన్‌లో 66శాతం, మధ్యాహ్నం సెషన్‌లో 67శాతం హాజరైనట్లు వారు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న పరకాల సీఐ కిషన్

నడికూడ,ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదంలో గాయాలైన వృద్ధురాలిని ఆసుపత్రికి తరలించి పరకాల సీఐ పుల్యాల కిషన్ మానవత ్వం చాటుకున్నారు.పరకాల మండలం రాజుపేటకు చెందిన దర్మెల్ల భూమమ్మ అనే వృద్ధురాలుకు రోడ్డు ప్రమాదంలో గాయాలు కాగా సమాపంలో ఉన్న ఆటోలో హస్పిటల్‌కు తరలించారు.రోడ్డు వెళ్తున్నపుడు జాగ్రత్తలు తీసుకోవాలని మనం సక్రమంగా వెళ్తున్నా ఎదుటివారు సక్రమంగా రాకుంటే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయి.వాహనాలు అతి వేగంగా నడపవద్దని వాహనదారులకు సూచించారు.

## భారత రాజ్యాంగం గొప్పది

### -కేయూ వీసీ ఆచార్య టి.రమేష్

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు26 ప్రభాతవార్త :




భారత రాజ్యాంగం గొప్పదని, అమలు పరిచే వ్యక్తులపై ఆధారపడి ఉంటుందని కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాల సెమినార్ హాల్‌లో ప్రిన్సిపాల్ ఆచార్య పి.వరలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. అంతకుముందుగా డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత నేటితరంపై ఉందన్నారు.దేశంలో అక్షరాస్యత పెరగాలని, ఓటు గొప్ప ఆయుధం అన్నారు. ఉన్నత విద్యలో మహిళల ప్రాధాన్యత పెరగాలని తదనుగుణంగా బడ్జెట్‌లో నిధులుపెరగాలని అన్నారు. విశ్రాంత పొలిటికల్ సైన్స్ ఆచార్యులు ఆచార్య సంజీవరెడ్డి ఇండియా: దిమదర్ ఆఫ్ డెమోక్రసీ అనే అంశంపై కీలక ఉపన్యాసం చేశారు. కార్యక్రమంలో ప్రజాసంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీరాజ్, ఆచార్య జి.బ్రహ్మేశ్వరి, ఆచార్య ఎ.జ్యోతి, డాక్టర్ ఈసం నారాయణ, డాక్టర్ ప్రగతి, డాక్టర్ ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆచార్య సంజీవరెడ్డిని శాలువా, బోకేతో సన్మానించారు.

## పోడు సాగుదారులపై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలి

శాయంపేట, నవంబరు26 ప్రభాతవార్త :



మండలంలోని సూర్యనాయక్ తండాలో గిరిజన మహిళలకు పోడు చేస్తున్న సాగుదారులపై పెట్టినకేసును వెంటనే ఎత్తివేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ములుగుజిల్లాలో పాదయాత్ర చేస్తున్న వైఎస్‌ఆర్‌టీపీ చీఫ్ షర్మిలను కలిసి ఏఐటీఎఫ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగునాయక్ కోరారు. ఈసందర్భంగా లింగునాయక్ వైఎస్.షర్మిలతో మాట్లాడుతూ పోడు భూములు సర్వే విషయంలో అసలైన పోడు సాగుదారులకు అన్యాయం జరుగుతుందని, పోడు భూములు సర్వే పారదర్శకంగా జరగడం లేదని, అర్హులకు కాకుండా అనర్హులకు పోడు భూముల సర్వే జరిగిందని, అసలైన పోడు సాగుదారులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. అదేవిధంగా గుంట భూమిలేని నిరుపేద గిరిజనులకు పోడు భూములు ఇప్పించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. కబ్జాచేసిన పోడు భూములకు సర్వే చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

కాటారం, నవంబర్ 26, ప్రభాతవార్త



కాటారం మండలంలోని ఒడిపిలవంచ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో శనివారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించు కున్నారు. ఈసందర్భంగా భారత రాజ్యంగ విశిష్టతను మరియు దాని గూర్చి పూర్తి అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి లారీ దగ్ధం

కాటారం, నవంబర్ 26, ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి లారీ దగ్ధం అయిన సంఘటన జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండ లంలో శనివారం చోటు చేసుకుంది. డ్రైవర్ తెలిపిన వివరాల మేరకు కర్ణాటక నుండి ఒడిశాకు బొగ్గు పౌడర్‌తో వెళ్తుండగా మార్గమధ్యలో గల కాటారం మండలం నస్తూర్‌పల్లి బోర్ వద్ద 353సి జాతీయ రహదారిపై లారీ వెనన భాగంలో టైర్ పగిలి రోడ్డుకు గీరుక పోవడంతో మంటలు చెలరేగిపోయినట్లు తెలిపారు. దీంతో అప్రమత్తమైన డ్రైవర్ లారీ దిగి ప్రాణాలను దక్కించుకున్నట్లు తెలిపాడు. సమాచారం అందుకున్న కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు సిబ్బందితో ఘటన స్థలికి చేరుకొని పరిశీలించారు. ఎవ్వరికీ ఎలాంటి ప్రాణ హానీ కలుగకుండా ముందస్తుగా పోలీసులు సుమారు రెండు కిలోమీటర్ల మేర వాహనాలను ఎక్కడికక్కడే నిలిపివేశారు. కాగా ప్రమాద ఘటనను చూసేందుకు భారీ ఎత్తున ప్రజలు దూరంలో ఉండి చూశారు. బొగ్గుపౌడర్‌తో వెళ్తున్న లారీ ధ్వంసం గురి అయిన నేపథ్యంలో ముందస్తుగా సమాచారం అందుకుని పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడంతో ఎలాంటి ప్రాణహాని కలగలేదు. కాగా ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఘనంగా భారతరాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం

ఎల్కతుర్తి, నవంబర్ 26, ప్రభాతవార్త

మండల కేంద్రంలో రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి విగ్రహానికి పాలాభిషేకం చేసినారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంగం మండల అధ్యక్షులు అంబాల ఆనంద్ మాట్లాడుతూ. భారత రాజ్యాంగం చాలా గొప్పదని ప్రతి ఒక్క పౌరుడు తప్పనిసరిగా విధిగా రాజ్యాంగాన్ని చదివి అవగాహణ కల్పించుకోవాలని హక్కులు, అధికారాలు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమ్మిడి నిరంజన్ రెడ్డి జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ గొర్రె మహేందర్ తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు అంబాల ఆనంద్ ప్రదాన కార్యదర్శి మేకల చేరాలు ఎమ్మార్పిఎస్ నాయకులు అంబాల రవీందర్ మండల ఉపాధ్యక్షులు అంబాల ఆర్య రాజు గ్రామ అధ్యక్షులు అంబాల సుమన్ గ్రామ ఉపాధ్యక్షులు బొంకూరి యాదగిరి జయంతి ఉత్సవాల కమిటీ మాజీ అధ్యక్షులు అంబాల కార్తీక్ అంబాల ప్రశాంత్ అంబాల స్వామి కామర్ లక్ష్మణ్ రేణిగుంట్ల సాంబయ్య పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS — CLASSIFIEDS — వార్త VAARTHA CLASSIFIEDS

PROPERTY

★ DOUBLE BED ROOM 2st floor new flat for sale at Deshaipet road, Warangal.
Contact: 8892985062
(Ro.No.41282)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.




## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125వ జయంతి

పర్వతగిరి, నవంబర్ 26, ప్రభాతవార్త



భారత రాజ్యాంగ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125వ జయ ంతి సందర్భంగా నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించిన నేపథ్యంలో శనివారం వరంగల్ జిల్లా పర్వతగిరి మంత్రి నివాసంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి, అంబేద్కర్ కృషిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజలకు రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ స్ఫూర్తితో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత, గిరిజన, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి బాటలు వేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెతు బంధు సమితి జిల్లా డైరెక్టర్ చింతపట్ల సోమేశ్వరరావు పాల్గొన్నారు.

## మాదిగలను మోసం చేస్తున్న బిజెపి ప్రభుత్వం

రాయపర్తి, నవంబర్ 26, ప్రభాతవార్త

ఎస్సీ రిజర్వేషన్ కల్పించకుండా కేంద్ర ప్రభుత్వం మాదిగలను మోసం చేస్తుందని టీఎంపీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు వేల్పుల వెంకటసాయిలు అన్నారు. శనివారం వర్ధన్నపేట మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద మాదిగల మహా దర్నా కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని ప్రతి మాదిగ కుటుంబం నుంచి ఇద్దరు చొప్పున బయలుదేరి రావాలని, కేంద్ర ప్రభుత్వంతో తాడో పేడో తెలుచుకుందాం, మాదిగ జాతీ సత్తా ఏంటో చూపిద్దాం అని బీజేపి, కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాబోయే శీతకాల పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టభద్రతా కల్పించి అమలు చేయాలని తెలిపారు. మాదిగ సమాజాన్ని మోసం చేస్తున్న బిజెపి పార్టీలో మాదిగలు పనిచేయ్యోద్దని, ఆ పార్టీని మన రాష్ట్రంలో రాజకీయంగా సమాధి చేస్తామని చేప్పారు. ఛలో ఢిల్లీ డిశంబర్ 8న మాదిగల మహాధర్నా కార్యక్రమానికి మాదిగ జాతీ ముద్దుబిడ్డలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీఎంపీఎస్ మండల అధ్యక్షుడు ఆకులపల్లి రవి, నాయకులు కొండేటి జోసఫ్, సీనపల్లి రాజు, మంద అఖిల్, జన్ను చేరాలు, బీసుపాక అఖిల్, తూళ్ళ మనోహర్, తూళ్ళ సుధాకర్, బిసుపాక జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

పర్వతగిరి, నవంబర్ 26, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్వతగిరి మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ జెడ్పీటీసీ మేడిశెట్టి రాములు, పర్వతగిరి సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు, రైతుబంధు సమితి మండల కన్వీనర్ చిన్నపాక శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గోనే సంపత్, వరంగల్ జిల్లా మార్కెట్ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతంగౌడ్, గోరుగుట్ట తండా సర్పంచ్ బానోతు వెంకన్న, బోట్ల కిష్టయ్య, జిల్లా ధర్మయ్య, బోట్ల కనకరాజు, చిన్నపెల్లి దేవేందర్, బోట్ల మధు, భాస్కర్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కుట పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# నాయకపోడ్ కుల హక్కుల సాధనే ధ్యేయం

-జిల్లా అధ్యక్షులు గొట్టం భూమయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కండెల రాంచంద్రం

-నాయకపోడ్ మేడిపల్లి గ్రామ కమిటీ ఎన్నిక

-గ్రామశాఖ అధ్యక్షునిగా బోధ ఓదేలు

కాటారం, నవంబర్ 26, ప్రభాతవార్త



నాయకపోడ్ కుల హక్కుల సాధనే ధ్యేయంగా జిల్లాలోని ఆయా గ్రామాలల్లో నాయకపోడ్ సేవా సంఘం గ్రామ కమిటీలను నియమించడం జరుగుతుందని నాయకపోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు గొట్టం భూమయ్య, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ కండెల రాంచంద్రం తెలిపారు. గ్రామంలో నాయకపోడ్ కులస్థులు ఎదుర్కోంటున్న సమస్యలను పరిష్కరించుకునేందుకు ఎప్పటికప్పుడు జిల్లా కమిటీ దృష్టికి తీసుకురావాలని సూచించారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని మేడిపల్లి గ్రామంలో నాయకపోడ్ గ్రామ కమిటీని నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు గొట్టం భూమయ్య, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ కండెల రాంచంద్రం తెలిపారు.

నాయకపోడ్ సేవా సంఘం మేడిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షునిగా బోధ ఓదేలు, ప్రధాన కార్యదర్శిగా పెరుమాండ్ల కత్తెరశాల, వర్కింగ్ ప్రసిడెంట్‌గా రెడ్డి ప్రశాంత్, ఉపాధ్యక్షునిగా భీముని సమ్మయ్య, పెరుమాండ్ల లక్ష్మణ్, సహాయ కార్యదర్శిగా రెడ్డి అనిల్, కోశాధికారిగా గుండ్ల లక్ష్మయ్య, ప్రచార కార్యదర్శిగా పొలం లక్ష్మీ స్వామి, సలహాదారులుగా పెరుమాండ్ల రాజేందర్, సభ్యులుగా పి. శివకుమార్, జి. నరేష్, సిహెచ్ శ్రీనివాస్, గుండ్ల లక్ష్మణ్, గుంటి గోపాల్, గుంటి హనుమంత్, గుంటి సమ్మయ్య, బీసుల లక్ష్మయ్య, తైనేని భిక్షపతి, గాదె మహేష్, పోలం సమ్మయ్యలను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ గుంటి లక్ష్మణ్, మేడిపల్లి సర్పంచ్ చింతల సుధాకర్, గుంటి రాములు పాల్గొన్నారు.

## సంఘటిత భారతవానికి రూపకల్పన భారత రాజ్యగం

-ఎంపిపి బన్సోడ రాణిబాయి-రామారావు

మహదేవపూర్, నవంబర్ 26, ప్రభాతవార్త



సంఘటిత భారతవానికి రూపకల్పన భారత రాజ్యాంగం అని మహదేవపూర్ ఎంపిపి బన్సోడ రాణిబాయి-రామారావు అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా మండల ప్రత్యేకాధికారి, జెడ్పీ సిఈఓ రఘువరన్ మాట్లాడారు. కులాలు, విభిన్న మతాలు, రకరకాల ఆచార వ్యవహారాల సంఘటిత భారతవానికి స్వపరిపాలన రూపకల్పన రాజ్యాంగ బద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపిపి రాణిబాయి-రామారావు, జెడ్పీటీసీ గుడాల అరుణ-శ్రీనివాస్, ఎంపిటీసీలు ఆకుతోట సుధాకర్, మంచినీళ్ల దుర్గయ్య, మండల ప్రత్యేకాధికారి జెడ్పీ సీఈఓ రఘువరన్, ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, ఎంపిఓ ప్రసాద్, కార్యాలయ పర్యవేక్షకులు శ్రీధర్‌బాబు, ఏపిఎం రవీందర్, కార్యాలయ సిబ్బంది, రామారావు, టిఆర్ఎస్ సీనీయర్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

రాయపర్తి, నవంబర్ 26, ప్రభాతవార్త

73వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, తహసీల్దార్ కుసం సత్యనారాయణ, విగ్రహదాత ఐత యాకయ్య, ఎంపిటిసి అయిత రామచందర్, అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహిత ఐత మల్లేష్, పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల సూర్య, రావుల భాస్కరరావు, మాజీ సర్పంచ్ ఉప్పలయ్య, ఐత బ్రహ ్మం, పోలీస్ యాకయ్య, ఐత సుధాకర్, అయిత యాకయ్య, పంచాయతీ కార్యదర్శి బి.నర్సయ్య, ముద్రబోయిన సుధాకర్, చందు రాముయాదవ్, మల్లయ్య, వేల్పుల వెంకటసాయిలు, గారే బాబు, గారె కుమారస్వామి పాల్గొన్నారు.



## రాజ్యాంగ లక్ష్యాలను కాపాడుకోవాలి

-కేవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి దయాకర్

పర్వతగిరి, నవంబర్ 26, ప్రభాతవార్త

మండలం అన్నారం గ్రామంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూఏలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యమ్రాన్ని ఉద్దేశజంచి దయాకర్ మాట్లాడుతూ 73 ఏళ్ల రాజ్యాంగ అమలులో కూడా దళితులపై అనేక రూపాలలో దాడులు జరుగుతున్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా దళితుల మీద వివక్ష చూపిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన దళిత బంధు పథకం రాష్ట్రంలోని ప్రతి దళిత కుటుంబానికి ఇవ్వాలని, 300 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇవ్వాలని ఎస్సీ కార్పొరేషన్ రుణాలు అప్లై చేసిన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని అన్నారు. దళితులకు స్మశాన వాటికలు కూడా ఏర్పాటు చేయాలని అన్నారు. దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపైన కెవిపిఎస్ అనేక పోరాటాలు చేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పోడేటి దయాకర్, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు ఆబర్ల దూడయ్య, కనక లక్ష్మి, కెవిపిఎస్ మండల నాయకులు ఆబర్ల రాజు, ఆబర్ల సనీల్ తదితరులు పాల్గొన్నారు.



## లోడి సాంఘిక సేవ సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ

రాయపర్తి, నవంబర్ 26, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనీకి చెందిన బొమ్మెర శృతిరాజుల కుమారుడు శ్రేయాన్ హెర్నియా ఆనారోగ్య సమస్య కారణంగా బాదపడుతున్న కుటుంబాన్ని చైల్డ్ లైన్ గుర్తించి లోడి సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో డైరెక్టర్ ఫాదర్ విజయ్ పాల్ రెడ్డి సహకారంతో బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ జిల్లా కో ఆర్డినేటర్ వీరబాబు, మండల కో ఆర్డినేటర్ మమత, గ్రామస్తులు పాల్గొన్నారు

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

అసెంబ్లీలోని తన కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ పూలమాల వేసి నివాళ్లర్పించారు. డా.బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలమే నేటి తెలంగాణ రాష్ట్రమని ఆయన చూపిన తోవలోనే తెలంగాణ రాష్ట్రం నడుస్తుందని ఈ సందర్భంగా చీఫ్ విప్



గుర్తు చేశారు. త్వరలో 125 అడుగుల అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని అవిష్కరించుకోబోతున్నామని ఆయన అన్నారు. 73 ఏండ్లుగా భారత రాజ్యాంగం అద్భుతంగా వర్ధిల్లితే గత కొన్ని రోజులుగా రాజ్యాంగ మనుగడను ప్రశ్నించే విధంగా ఢిల్లీ గద్దల రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నాయని ఆ గద్దల నుండి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని చీఫ్ విప్ విజ్ఞప్తి చేశారు.

**కలెక్టరేట్ కార్యాలయంలో....**

భారత రాజ్యాంగం యొక్క చరిత్ర, ప్రాముఖ్యత, ఉపోద్ఘతం, రాజ్యాంగ గొప్పదనాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా



కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని, భారత రాజ్యాంగ సభ 1949లో నవంబర్ 26వ తేదిన ఆమోదించిందని అన్నారు. అప్పటి నుండి నవంబర్ 26 జాతీయ న్యాయ దినోత్సవం, రాజ్యాంగ దినోత్సవంగా జరుపు ˇకుంటు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా ఉన్నత అధికారులు, కలెక్టరేట్ వివిధ విభాగాల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

**నివాళ్లర్పించిన ఎమ్మెల్యే అరూరి రమేష్....**

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే అరూరి రమేష్ నివాళ్లర్పించారు. భారత రాజ్యాంగ పరిరక్షణ... మన అందరి బాధ్యత అనీ, అందుకు ప్రతి భారతీయుడు తనవంతు కృషి చేయాలని తెరాస వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పేర్కొన్నారు. 73వ వర్ధంతి రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా హన్మకొండ అంబేద్కర్ సర్కిల్‌లోని భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే అరూరి రమేష్ పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, పలువురు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

**విద్యుత్ భవన్‌లో....**

నార్తర న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెని ఆఫ తెలంగాణ లిమిటెడ్ (టీఎస్ఎన్‌పీడీసీఎల్) విద్యుత్ భవన్, కార్పొరేట్ కార్యాలయంలో ఆవరణలో నేడు రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ దినోత్సవ పీటికను చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నమనేని గోపాల్‌రావు ఉద్యోగులందరి చేత చదివించారు. భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని ఒక సార్వభౌమ, సామ్యవాద, లౌకికప్రజాస్వామ్య రిపబ్లిక్‌గా ఏర్పాటు చేయాలని, దాని



పౌరులందరికి భద్రత కల్పించాలని గంభీరంగా నిర్ణయించున్నామన్నారు. న్యాయం, సామాజిక, ఆర్థిక రాజకీయ ఆలోచన వ్యక్తీకరణ, నమ్మకం, విశ్వాసం, ఆరాధన స్వేచ్ఛ హోదా అవకాశాలు సమానత్వం మధ్య విచారణ చేయండని సోదరభావం వ్యక్తి యొక్క గౌరవాన్ని దేశం యొక్క ఐక్యత, సమగ్రతకు భరోసా మేము ఈ రాజ్యాంగాన్ని మనకే ఇచ్చుకుంటాము అని చదివించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బి.వెంకటేశ్వరరావు, డైరెక్టర్ పి.గణపతి, పి.మోహన్‌రెడ్డి, వి.తిరుపతి, సీజీయంలు మోహన్‌రావు, మధుసుదన్, సి.ప్రభాకర్, రాజుచౌహాన్, భీకంసింగ్, రవీంద్రనాథ్, జాయింట్ సెక్రటరి రమేష్ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుంది

## బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశంలో నాయకులు స్పష్టం

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

తెలంగాణ రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందని ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి హాజరయ్యారు. బిజెపి హనుమ కొండ జిల్లా అద్యక్షురాలు రావుపద్మ, భారతీయ జనతా పార్టీ హనుమకొండ జిల్లా కార్యవర్గ సమావేశం శనివారం జిల్లా అధ్యక్షురాలు అధ్యక్షతన హంటర్‌రోడ్‌లోని వేద ఫంక్షన్ హాల్‌లో సమావేశానికి ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టీఆర్ఎస్ మోసాలకు తెలంగాణ ప్రజలు విసిగిపోయారన్నారు. ఈ యొక్క దొర అహంకారాన్ని అణిచివేసి, టిఆర్ఎస్ నాయకులను తరిమేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా ప్రజల విశ్వాసం కోల్పోయిందన్నారు. బలమైన నాయకత్వం, ప్రజల మద్దతు సంపూర్ణంగా ఉన్న బిజెపి రాభోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి తీరుతుందని, ప్రతి బూత్ స్థాయిలో పార్టీని భలోపేతం చేయడానికి కృషి చేయాలని కార్యకర్తలకు నాయకులు సూచించారు. ప్రధాని నరేంద్రమోదీ విధి విధానాలకు ఆకర్షితులై, తెలంగాణ రాష్ట్రంలో తెరాసకు ప్రత్యామ్నాయం బిజెపి మాత్రమే అనే భావనతో ఇతర పార్టీల నుండి ఎందరో నేతలు బిజెపిలో చేరుతున్నారని, అలాంటి వారందరికి బిజెపి స్వాగతం పలు కుతుందని ఇక నుండి నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు చేయడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని అధికార టిఆర్ఎస్ పార్టీకి తన దారిలోనే సమాధానం చెప్పే విధంగా దౌర్జన్యాలు, దాడులు చేస్తున్న టిఆర్ఎస్ పార్టీ... బజారుకెక్కి బిజెపిని బదనాం చేస్తుండటం విడ్డూరంగా ఉందని, పోలింగ్ బూత్, మండల, జిల్లా రాష్ట్ర స్థాయిలో టిఆర్ఎస్ నేతలు ఇచ్చిన హామీల అమలు కోసం పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించడం కొరకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కేసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి కనీసం గన్నీ బ్యాగులు కూడా అందించలేని దుస్థితిలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉంది అని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఇంచార్జి




డా.వి.మురళీధర్‌గౌడ్, మాజీ మంత్రి డా.విజయ, రామారావు, మాజీ మేయర్ డాక్టర్ టి.రాజేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు మర్తినేని ధర్మారావు, ఒంటేరు జైపాల్, మొలుగూరి బిక్షపతి, రాష్ట్ర నాయకులు చాడ శ్రీనివాస్‌రెడ్డి, కన్నబోయిన రాజయ్య, గురుమూర్తి శివకుమర్, గజ్జ సత్యనారాయణ, కాచం గురుప్రసాద్, డాక్టర్ విజయ్, చందర్‌రెడ్డి, తక్కళ్లపల్లి కుమారస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శులు దేశిని సదానందంగౌడ్, ఆర్‌పి.జయంత్‌లాల్, కొండి జితేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు రావుల కోమల కిషన్, గుజ్జుల వసంత, మహేందర్‌రెడ్డి, బైరి లక్ష్మి కౌన్సిలర్లు భద్రయ్య, పూర్ణచారి, జిల్లా పదాధికారులు, వివిధ మోర్చల మండల డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌పీఆర్ కిడ్స్ స్కూల్‌లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

జనగామ టౌన్, నవంబరు25 ప్రభాతవార్త :

జనగామ పట్టణంలోని స్థానిక బాలాజీనగర్‌లో ఎస్‌పీఆర్ కిడ్స్ స్కూల్‌లో సామాజిక సామరస్యత అధ్యక్షులు నీలంస్వామి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో కీర్తి వీరేందర్ మాట్లాడుతూ మనం స్వేచ్ఛగా మన హక్కులను పొందుతున్నామంటే అంబేద్కర్ దూరదృష్టితో రాసిన ఈ రాజ్యాంగమేనని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శోభ, టీఎన్‌జీవోస్‌జిల్లా



కార్యదర్శి పెండల శ్రీనివాస్, మంగళంపల్లి రాజు, వందేమాతరం ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు తుంగకౌశిక్, ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.




## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వైద్య చికిత్సా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వినతి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



గ్రేటర్ వరంగల్ నగరంలో కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం క్రింద వైద్య చికిత్స కేంద్రం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ప్రతినిధులు శనివారం వరంగల్ ఎంపి పసునూరి దయాకర్‌రావకు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తరువాత రెండవ అతిపెద్ద మహానగరంలో ఉన్న వరంగల్‌లో కేంద్ర ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు వైద్య చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వల్ల ఉమ్మడి వరంగల్‌తో పాటు కరీంనగర్, ఖమ్మం, నల్గొండ జిల్లాల వ్యాప్తంగా పని చేసే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు హైదరాబాద్ వెళ్లే శ్రమ తగ్గుతుందని, దాదాపు రెండు వేల మంది కేంద్ర ఉద్యోగుల కుటుంబాలకు ఎనిమిది వేల మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరుతుందని, రోగులకు సంబంధించిన మందులు ఈ చికిత్స కేంద్రం ద్వారా అందించడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలంగాణ ఉద్యమ నేత, న్యాయవాది, గుడిమిల్ల రవికుమార్, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ సమాఖ్య ప్రధాన కార్యదర్శి అజీజ్, ఆయపు పన్ను ఉద్యోగ సంఘం అధ్యక్షులు కె.వి రమణారావు, అఖిల భారత తపాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఊకంటి మహేందర్, సహాయ కార్యదర్శి జే.కుమారస్వామి, వరంగల్ డివిజన్ కార్యదర్శి హెచ్.సీతారాం, సిజిహెచ్ ఎస్ సంఘం నాయకులు క్రిష్ణ, ఆదాయపు పన్ను ఉద్యోగ సంఘం నాయకులు చక్రదర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి టిఆర్ఎస్‌లో చేరికలు

**- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి టిఆర్ఎస్ పార్టీలో ఉత్సాహంగా చేరుతున్నారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూరు మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ మాజీ ఎంపిటిసి కుక్కముడి బుచ్చమ్మతో పాటు సుమారు 50మంది ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో టిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కేసిఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. తెరాసలో చేరిన వారిలో ఎర్రెడ్డి గోపాల్‌రెడ్డి, కుక్కముడి రవి, రాచర్ల రాజేష్, బెజ్జం పైడి, కొనగాని ఎల్లస్వామి, కోల నాథం, కుక్కమూడి పోశాలు, అల్లం చిన్న రాజు, బెజ్జం సురేందర్, కొనగాని బిక్షపతి కుక్కముడి రాజయ్య, సారయ్య, విజయ, చిరంజీవి, కావ్య, సుమన్, కిరణ్, జడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు, ఎంపిటిసి బొమ్మగాని భాగ్య రవి, ఉపసర్పంచ్ స్వప్న రాజ్‌కుమార్, నాయకులు గుర్రం వేణు, కరుణాకర్‌రెడ్డి, పూజారి రమ కుమారస్వామి, మద్దూరి కృష్ణ, మారపెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# అమీనాబాద్ పాఠశాలను సందర్శించిన ఆర్డీవో

చెన్నారావుపేట, నవంబర్ 26, ప్రభాతవార్త



నర్సంపేట నూతన ఆర్డీవో శ్రీనివాసులు శనివారం మండలంలోని అమీనాబాద్ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో విద్యార్థుల అభ్యాసన సామార్థ్యం ఎలా ఉంది వంటి విషయాలను తెలుసుకున్నారు. అలాగే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పాఠశాల, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. కాగా ఆర్డీవో అంతుకు ముందు ఓటు నమోదు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పించేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టింది. ఈ కార్యక్రమం మండలంలో ఎలా కొనసాగిస్తున్నారో తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బన్సీలాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

నల్లబెల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త



రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగ కుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని జడ్పిటిసి, జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని శనివారం రాంపూర్, మామిండ్లవీరయ్యపల్లి గ్రామాల్లో ఐకేపి ఆధ్వర్యంలో నిర్వహించే కొనుగోలు కేంద్రాన్ని ఆయా గ్రామాల సర్పంచ్‌ల అద్యక్షతన ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని సదుపాయాలు కల్పించాలని ఎలాంటి ఆంక్షలు లేకుండా ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలన్నారు. అనంతరం వివిధ గ్రామాలలో ఇటీవల అనారోగ్య పాలైన వ్యక్తులను ఆమె పరామర్శించి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, మథర్ థెరిస్సా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఊట్కూరి భాగ్యలక్ష్మి, ఏపిఎం సునిత, ఐకేపి నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# అలంకానిపేటలో ఓటరు నమోదు కార్యక్రమం

నెక్కొండ, నవంబర్ 26, ప్రభాతవార్త



నెకొ ౦డ మండలం అలంఖానిపేట గ్రామంలో కొత్త ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా అలంకానిపేట హైస్కూల్ పోలింగ్ కేంద్రంను సందర్శించారు. ఎంఆర్వో డీఎస్ వెంకన్న సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి రవి, ఉపసర్పంచ్ గుంటుక నర్సయ్య, పంచాయతి కార్యదర్శి మదు, బీఎల్‌వోలు 266 గుంటుక బీష్మ, 267 రాంపెల్లి మంజుల, 268 మేకల అనిల్, పాల్గొన్నారు.

# నకిలీ రెవిన్యూ పత్రాలను తయారు చేస్తున్న మాజీ వీఆర్‌వోతో సహా మరో వ్యక్తి అరెస్టు

నెక్కొండ, నవంబర్ 26, ప్రభాతవార్త



వీఆర్‌వోగా పదవి విరమణ చెందిన రెవిన్యూ విభాగంలో పని చేసిన అనుభవంలో సులువవుగా డబ్బు సంపాదన కొరకు నకిలీ రెవిన్యూ పత్రాలను సృష్టిస్తున్న మాజీ వీఆర్‌వో వరంగల్ జిల్లా నెక్కొండ మండలానికి చెందిన మద్ది వెంకటరెడ్డి(70)తో పాటు కల్వచర్ల రఘు (50)ను టాస్క్‌ఫోర్స్ మరియు నెక్కొండ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేశారు. వీరి నుండి పోలీ సులు నకిలీ పట్టాదారు పాస్బుక్లు, ఆర్డీవోకు సంబంధించిన నకిలీ ల్యాండ్ కన్వర్జెషన్ ప్రొసీడింగ్స్, 130 మరియు సిఫారాలు, తహసీల్దార్, ఆర్డీవో అదికారులను సంబంధించిన నకిలీ ముద్రణలు, పహానీలు, కొటేషన్లు, బ్యాంకు చలాన్లు, గ్రామ నక్షాలు, స్టాంపు పేపర్లను పోలీసులు విశ్రాంతి వీఆర్వో ఇంటి నుండి స్వాధీనం చేసుకున్నారు. అరెస్టుకు సంబందించిన అదనపు డీసీపీ వైభవ్ గైక్వాడ్ వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన ఇద్దరు నిందితుల్లో ఒకడైన మద్ది వెంకటరెడ్డి 1973 సంవత్సరం నుండి 2012 వరకు రెవిన్యూ విభాగంలో పట్వారీ, పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో నెక్కొండ, పర్వతగిరి మండలాల్లో పని చేసి పదవి విరమణ పొందాడు. కాని నింధితుడికి పదవి విరమణ అనంతరం కూడా డబ్బుపై వ్యామోహం లేకపోవడంతో పాటు సులభంగా సుదీర్ఘకాలం పనిచేసిన అనుభవంతో– నకిలీ పట్టాదారు పాస్‌బుక్, ఆర్వోఒకు సంబందించిన నకిలీ ల్యాండ్ కన్వర్జేషన్ ప్రొసీడింగ్స్, 13బీ, సి ఫారాలు తయారీకి తెర తీసాడు. ఈ విధంగా తయారు చేసిన నకిలీ పాస్బుక్లు పత్రాలపై మరో నిందితుడై కల్వచర్ల రఘుతో తహసీల్దార్, ఆర్డీవో సంతకాల ఫోర్జరీ సంతకాలు చేసేవాడు. ఈ విధంగా సృష్టించిన నకిలీ రెవిన్యూ పత్రాలు అవసరమున్న వ్యక్తులకు అందజేసే నింధితులు సొమ్ము చేసుకొనే వాడు. ఈ విధంగా నకిలీ రెవిన్యూ పట్టాదారు పాస్‌బుక్‌లు, పత్రాలను పొందిన వ్యక్తులు బ్యాంకుల నుండి రుణం పొందే వారు. ఈ వ్యవహారంపై అది కారులకు సమాచారం రావడంతో పోలీసులు నింధితులను అదుపులోకి తీసుకొని విచారించగా నిందితుల పాల్పడిన నేర్నాఇ అంగీకరించాడు. ఈ ఇద్దరి నింధితుల పాల్పడిన నేరాన్ని అంగీకరించాడు. ఈ ఇద్దరి నింది తులపై నెక్కొండ, పర్వతగిరి, పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయడం జరిగిందని అదనపు డీసీపీ గైక్వాడ్ తెలిపారు. నిందితులను పట్టుకోవడంతో ప్రతిభ కనబరిచిన టాస్కోఫోర్స్ ఏసీపీ జితేందర్‌రెడ్డి, ఇన్స్పెక్టర్లు నరేష్‌కుమార్, వెంకటేశ్వర్లు, ఎస్ఐ లవన్‌కుమార్, నెక్కొండ, పర్వతగిరి, ఎస్ఐలు షార్వీన్, దేవేందర్‌లో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే భారత రాజ్యాంగమే గొప్పది

నల్లబెల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేదావి రాసిన రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్పదని తహసీల్దార్ దూలం మంజుల పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శనివారం దళిత సంఘాల ఆధ్వర్యంలో, స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం ఆధ్వర ంయలో రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు సందర్భంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్ రాజ్యాంగం అందించిన హక్కులపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తహసీల్దార్ మంజుల బస్టాండు కూడలిలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి గన నివాళి అర్పించారు. 72 ఏండ్ల రాజ్యాంగం సామాజిక వర్గాల చరిత్రను తిరగ రాసిందని అనగారిన వర్గాలకు అండగా నిలిచిందని ఆమె పేర్కొన్నారు. అంటరాని తనం అస్పృశ్యతం నివారించేందుకు ముందుకు సాగిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని ఆయన ఆశయ సాధన కోసం యువత ముందుకు రావాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో విజయ్‌కుమార్, ఎంపిటిసి జన్ను జయరావు, ఆర్ఐ రాజేంద్రప్రసాద్, అనగారిన వర్గాల వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పరికి కోర్నెల్, తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా అద్యక్షుడు బట్టు సాంబయ్య, బొట్ల ఎల్లస్వామి, ఉడుత రాజేందర్, దళిత సంఘాల నాయకులు, వివిధ సంఘాల నాయకులు, పంచాయతీ సిబ్బంది వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లిలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

చెన్నారావుపేట, నవంబర్ 26, ప్రభాతవార్త



మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పాఠశాల హెచ్ఎం ఫ్లోరెన్స్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్, జాతిపిత మహాత్మగాంధీ చిత్ర పటాలకు పూలమాల వేశారు. అదేవిధంగా భరత్ అనే విద్యార్థి అంబేద్కర్ వేశాదారణ వేయగా సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు ఉదయ్‌కుమార్, రవికుమార్‌ల ఆధ్వర్యంలో రాజ్యాంగంపై కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం హెచ్ఎం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణారావు, ఉమారాణి, శ్రీనివాస్, సంతోష్‌కుమార్, బాలాజీరావు, ఉదయ్‌కుమార్, మాధవి, మమత తదితరులు పాల్గొన్నారు.

**మండల పరిషత్ కార్యాలయంలో.....**

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రాజ్యాంగ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఎంపిపి బాదావత్ విజేందర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపిడివో ప్రకాష్, ఏపీవో అరుణ, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....**

మండల పరిషత్ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను నిరంతరం కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కృష్ణప్రసాద్, ఎంపిటిసిలు మోర్తాల రాజు, బండి జగన్నాథం, సొసైటి చైర్మన్ ఊరటి మైపాల్‌రెడ్డి, ఎంపివో శ్రీధర్‌గౌడ్, సూపరిండెంట్ రవికుమార్, భాస్కర్, రవి, పల్నాటి కేశవరెడ్డి, అనిల్, కూచయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు టై, బెల్టులు పంపిణి

నెక్కొండ, నవంబర్ 26, ప్రభాతవార్త



మండలంలోని అప్పల్‌రావుపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఉచితంగా టై, బెల్టులు, బ్యాడ్జీలు పంపిణి చేశారు. పాఠశాలలో పనిచేస్తున్న ఎస్జీటీ ఉపాధ్యాయురాలు ఆకుల శోభారాణి ఆర్థిక సహకారంతో 30మంది విద్యార్థులకు వీటిని అందించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వడ్డె రజిత, ఎస్ఎంసి చైర్మన్ జాటోతు రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యువకులకు షెటిల్ బ్యాట్ల పంపిణి

చెన్నారావుపేట, నవంబర్ 26, ప్రభాతవార్త



మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో యువకులకు బిజెపి నాయకులు శనివారం షెటిల్ బ్యాట్లను పంపిణి చేశారు. క్రీడా రంగంలో యువకులను ప్రోత్సహించాలనే ఉద్దేశంలో బిజెపి నియోజకవర్గ నాయకుడు రణా ప్రతాప్‌రెడ్డి ముందుకు వచ్చారు. ఈ మేరకు యూత్ సభ్యులకు షెటిల్ బ్యాట్లను అందించారు. కాగా తమకు బ్యాట్లను అందించిన రాణా ప్రతాప్‌రెడ్డికి యువకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు కరెడ్ల గణేష్, ముత్యం రాహూల్, రాకేష్, హరికృష్ణ, వినయ్, దినేష్, రాకేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్

### టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్

*ములుగు, నవంబర్ 26, ప్రభాతవార్త :*

భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని ములుగు బస్టాండ్ ఆవరణలో ఉన్న డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ శుక్రవారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 29 ఆగస్టు 1947 న డా. బిఆర్ అంబేద్కర్ చైర్మన్‌గా ఆరు దశాబ్దాల కిందట 26 నవంబర్ 1949న డా. బాబు రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన సర్ధార్ వల్లబాయి పటేల్ ప్రతిపాదించి ప్రవేశపెటారని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రూపకల్పన చేశారని, కులాలు, విభిన్న మతాలు, రకరకాల ఆచార వ్యవహారాల సంఘటిత భారతావనికి స్వపరిపాలనా రూపకల్పన రాజ్యాంగబద్ధం చేశారని అన్నారు. భాతర సర్వసత్తాక సార్వభౌమ ప్రజాస్వామ్య దేశంగా పూర్తి స్థాయిలో రూపుదిద్దుకుని దేశ ప్రజలకు హక్కులు కల్పించిందని తెలిపారు. మన రాజ్యాంగం గురించి మరింతగా తెలుసుకునేలా ఈ రోజు మనకు స్ఫూర్తినివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎంపీపీ గంద్రకోట శ్రీదేవిసుధీర్ యాదవ్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శీలం మధు, మండల యూత్ అధ్యక్షులు బైకానీ సాగర్, ఎంపీటీసీలు రాధిక కుమార్, గొర్రె సమ్మయ్య, మాచర్ల ప్రభాకర్, శ్రీనివాస్, జాటోతు లాలు, పీఏసీఎస్ అధ్యక్షులు చిక్కుల రాములు, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండీ. యూనస్, వార్డు సభ్యులు, బల్గూరి నవీన్, లింగమూర్తి పాల్గొన్నారు.



# రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

### ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య

*వెంకటాపూర్, నవంబర్ 26, ప్రభాతవార్త :*

భారత రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యతని వెంకటాపూర్ ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య అన్నారు. నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ 1949 నవంబర్ 26 న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని, ఆ రోజును రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలపారు. భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు కష్టపడి రచించారని, సమానత్వం, సమీకరించు, పోరాడు, సాధించు అనే అంబేద్కర్ ఆశయ మార్గం ద్వారనే కేసిఆర్ రాష్ట్రాన్ని సాదించారని ఆమె తెలిపారు. ఆయన పై ఉన్న గౌరవంతోనే నూతనంగా నిర్మించిన సచివాలయానికి ముఖ్యమంత్రి కేసిఆర్ అంబేద్కర్ పేరు పెట్టడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, సూపరిండెంట్ జయచందర్, మమత, ఏపీఓ సునిత, మనోరంజన్, సిహెచ్. రవి, గోపీనాథ్, చంటి భద్రయ్య, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆపీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కృషి పట్టుదల ఉంటే విజయం సాధించవచ్చు

### పోటీ పరీక్షల నిపుణుడు ఎండీ. ముసావీర్ అలీ

*ములుగు, నవంబర్ 26, ప్రభాతవార్త :*

విద్యార్థుల్లో కృషి పట్టుదలతో ఎంతో కష్టమైన పని అయిన ఇష్టంగా చేస్తే విజయం సాధించవచ్చని పోటీ పరీక్షల నిపుణులు ఇండియన్ పాలిటీ అధ్యాపకులు ఎండీ. ముసావీర్ అలీ ఉద్బోదించారు. భారత విద్యార్ధి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో డిసెంబర్ 13 నుండి 16 వరకు జరగుతున్న ఎస్ఎఫ్ఐ మహాసభల సందర్భంగా మహర్షి పీజీ కళాశాలలో పోటీ పరీక్షలకు ఎలా సిద్ధం కావాలి అనే అంశంపై శుక్రవారం సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హజరైన ముసవీర్ అలీ మాట్లాడుతూ జీవితంలో ఏదైనా సాధించాలంటే కష్టపడటం తో పాటు ఆ విషయంపై ఇష్టం పెంచుకోవాలని అన్నారు. ఉద్యోగం రాలేదని నిరుత్సాహ పడకుండా నిరంతం అధ్యయనం చేయాలని, లక్ష్యం ఎంచుకొని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకునే యువత సాధించాలంటే ఆర్థికస్తోమత అడ్డుకాదని అన్నారు. జంగం చిన్నయ్య అనే అనాధ బార్ షాపులో సినిమా థియోటర్‌లో పనిచేసి పీజీ, పూర్తి చేసి లండన్‌లో పెద్ద యూనివర్సిటీలో ప్రొఫెసర్ అయ్యాడని అన్నారు. కానిస్టేబుల్ ఉద్యోగాలలో కేవలం ఒక్కో పోస్టు కు 6 మాత్రమే పోటీ ఉందని అన్నారు. ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి బిరెడ్డి సాంబశివ హాజరై మాట్లాడుతూ 18 సంవత్సరాల తర్వాత తెలుగు రాష్ట్రంలో ఉన్నటువంటి తెలంగాణ ఉద్యమాల గడ్డైనటువంటి ఉస్మానియా యూనివర్సిటీ నడి బొడ్డున ఠాగూర్, ఆడిటోరియంలో జరుగుతున్నటువంటి ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని తెలిపారు. దేశంలో నూతన జాతీయ విధానం రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యుడు రత్నం రాజేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తోకల రవి రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి మోరె లక్ష్మణ్, జిల్లా కమిటీ సభ్యులు ముష్రాఫ్, సోషల్ మీడియా ఇంచార్జీ సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.




# హ్యాండ్ వాష్ సెంటర్ల ఏర్పాటు అభినందనీయం

### డా. అల్లెం అప్పయ్య

*వెంకటాపూర్, నవంబర్ 26, ప్రభాతవార్త :*

యూనిసెఫ్ సహకారంతో కేర్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు రోగుల సౌకర్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రుల్లో హ్యాండ్ వాష్ సెంటర్లు ఏర్పాటు చేయడం అభినందనీయమని డిఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య అన్నారు. కేర్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెంకటాపూర్ ఏర్పాటు చేసిన హ్యాండ్ వాష్ స్టేసన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. అప్పయ్య మాట్లాడుతూ ములుగు జిల్లాలో46 ఆరోగ్య కేంద్రాలలో 13 లక్షల 80 వేల రూపాయలతో ఏరాపటు చేసిన దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కోవిడ్ తర్వాత ప్రజల్లో చేతులు కడుక్కోవడం పై చైతన్యం వచ్చిందని ఈ తరుణంలో ప్రజల్లో మరింత చైతన్యం కల్పిండం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కేర్ ఇండయా డిస్ట్రిక్ట్ కన్సల్టెంట్ పి. విజయ కుమార్, డా. సూరం శ్రీకాంత్, డా. అనిత, ఫార్మసిస్టులు రాజమని, సంధ్య, స్టాఫ్ నర్స్ సంధ్య, ఏఎన్ఎంలు డి. స్వర్ణలత, శోభారాణి, రజిత, సిహెచ్ఓ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.



# నిర్మల వైద్యానికి రూ. 10 వేలు ఆర్థిక సహాయం

**ములుగు, నవంబర్ 26, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని గుర్రేవుల గ్రామానికి చెందిన వాసంపల్లి నిర్మలకు అంతు చిక్కని వ్యాధి సోకి 5 నెలల్లో ఎంజీఎం హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ వైద్యులు కాలి వేళ్ల అకస్మాత్తుగా కుళ్లిపోతుండటంతో తొలగించారు. పేదరికం కారణంగా ఆమె పరిస్థితిని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు నెమలి నర్సయ్య మాదిగ కలెక్టర్ దృష్టికి తీసుకుపోగా ఎస్సీ కో ఆపరేటివ్ సొసైటీ ములుగు జిల్లా ఏఈఓ జవహర్ నాయక్ చేతుల మీదుగా రూ. 10 వేలు ఆర్ధిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎమా ర్పీఎస్ నాయకులు నర్సయ్య మాదిగ, జన్ను రవి మాదిగ, వావిలాల స్వామి,మరటి రవీందర్, నరి ్సంగ రావు లు కలెక్టర్‌కు కృతజ్ఞతులు తెలిపారు.

# ములుగు వార్త



# బరిగలపల్లిలో 73వ రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

*ములుగు, నవంబర్ 26, ప్రభాతవార్త :*

ములుగు మండలంలోని బరిగలపల్లి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న ఆధ్వర్యంలో 73వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. రాజ్యాంగ నిర్మత డా. బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ పీఠికను విద్యార్థులచే చదివించారు. భిన్నత్వంలో ఏకత్వం తో కలిసి మెలిసి ఉండే ఏకైక దేశం భారతదేశం, ఇలాంటి మనం అందరం రాజ్యాంగాన్ని గౌరవించాలని తెలిపారు. అంబేద్కర్ తన చిన్నతనంలో అనేక కష్టాలను ఎదుర్కొంటూ చదువుకొని అందరికంటే ముందుండి ఉన్నత చదవులు పూర్తి చేసి రాజ్యాంగం రాసారని అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలను నిలబట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుమలత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఏఐటియుసి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### జిల్లా ప్రధానకార్యదర్శి జంపాల రవీందర్

*ములుగు, నవంబర్ 26, ప్రభాతవార్త :*

ఈ నెల 27 వ తేదీ నుండి 29 వ తేదీ వరకు యాదగిరిగుట్టలో జరిగే ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. గోవిందరావుపేట మండలంలోని చల్వాయి గ్రామంలో బొమ్మనవేని ఓదెలు అధ్యక్షతన జరిగిన హమాలీ కార్మిక సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. హమాలీలకు సమగ్ర సంక్షేమచట్టం ఏర్పాటు చేసి కార్మికలందరికి పని భద్రత, కనీస వేతనాలు అందించాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల ఉద్యమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు వడి సారయ్య, పెద్దాపురం ఓదెలు, అట్లూరి శ్రీనివాస రావు, కొండ కుమార్, శంకర్, కందికొండ లింగయ్య, శ్రీనివాస్, తాటి కృష్ణ, కారపాటి యాదగిరి, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.





## అర్హులైన వారందరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు




**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి యువతీ, యువకులందరు ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపెయిన్ నిర్వహిస్తున్న పోలింగ్ బూత్ కేంద్రమును శనివారం పింగిళి కళాశాల, కాజీపేటలో గల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రం వారిగా అర్హులైన నూతన ఓటర్లను గుర్తించాలని, 18 సంవత్సతరాలు నిండిన యువతి, యువకులతో పాటు దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లను ఓటర్లుగా నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఓటర్లకు వారి వివరాలతో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించడం జరుగుతుందని, బిఎల్‌వోలు ఇంటింటి సర్వే ద్వారా ఓటర్లను చైతన్యవంతులను చేయాలని, చనిపోయిన వారి వివరాలను జాబితా నుండి తొలగించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రంలో బూత్ లెవల్ అధికారులు, ఎలక్షన్ సిబ్బంది అందరు అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో తుది ఓటరు జాబితా ప్రచురణకు ముందు ఒకటికి రెండు సార్లు ఫోటోలు, పేర్లు, ఇతర వివరాలను బూత్ స్థాయి అధికారులు సరిచూసుకోవాలని, పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రముఖులు, విఐపి ప్రజా ప్రతినిధుల ఓటు వివరాలు చెక్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వాసుచంద్ర, తహసీల్దార్ కిరణ్‌కుమార్, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంపట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** భారత రాజ్యాంగం ప్రతీ పౌరుడు జీవించడానికి సమాన హక్కులు కలిగించిందని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. శనివారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన భారత రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞను ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, అదనపు కలెక్టర్ ప్రపుల్‌దేశాయ్, జిల్లా అధికారులతో కలిసి చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ నేతృత్వంలో రూపకల్పన చేసిన భారత రాజ్యాంగం ప్రతీ పౌరునికి సమానహక్కులు కల్పించిందని రాజ్యాంగంలోని చట్టాలు, సూత్రాలపట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ భారతరాజ్యాంగం 1949, నవంబరు 26వ తేదీన ఆమోదించడం జరిగిందని, 1950, జనవరి 26నుంచి అమల్లోకి వచ్చిందని తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా సామాన్యప్రజలు ఆత్మాభిమానంతో సగర్వంగా జీవిస్తున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్సాహంగా జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు



**భూపాలపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త** భూపాలపల్లి జిల్లా అథ్లెటిక్స్ పోటీలు అసోసియేషన్ ఆద్వర్యంలో శనివారం పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఉత్సాహంగా జరిగాయని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూతల సమ్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, సీఐ సిహెచ్ రాజిరెడ్డి హాజరై ఎంపిక పోటీలను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో పాల్గొని జిల్లా పేరు నిలబెట్టాలని అన్నారు. కాగా ఈ ఎంపిక పోటీలకు జిల్లా నలుమూలల నుండి 400 మంది క్రీడాకారులు హాజరు కాగా ఈ పోటీలలో అండర్ 8,10,12,14,16 వయస్సు విభాగంలో బాలబాలికలకు షాట్‌పుట్, రన్నింగ్, లాంగ్‌జంప్, జావలిన్‌త్రోలో పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరచిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపటం జరుగుతుందని పూతల సమ్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అద్యక్షుడు రాజయ్య, కోశాధికారి బెదిక రాజయ్య, జాగరి అజయ్, సుదంసాంబమూర్తి, బండి ప్రసాద్, శ్రీమాన్, జైపాల్, రాజు, శైలజ, నవీన, సృజన, హరిత పాల్గొన్నారు.

## బడుగు జీవుల ఆశాజ్యోతి డా॥ బిఆర్ అంబేద్కర్

### మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత



**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ప్రభాతవార్త:** గత కొన్ని సంవత్సరాల క్రితం బ్రిటిషు పాలనలో ఉన్న మన దేశానికి డా॥ బిఆర్ అంబేద్కర్ తన మేధాశక్తితో ఎందరో మహానుభావుల సహకారంతో దేశానికి రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాల ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్య హక్కులు కల్పించిన గొప్ప మహానుభావుడని మహబూబాబాద్ టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ మాలోత్ కవిత కొనియాడారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని సురస్కరించుకొని రాజ్యాంగ నిర్మాత డా॥ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహబూబ్ పాషా, మాజీ ఎంపీటీసి ముత్యం వెంకన్న, సొసైటీ కమిటీ సభ్యులు బూర్ల ప్రభాకర్, నాయకులు కోడూరి సోమనర్సింహారెడ్డి (కెఎస్ఎన్ రెడ్డి), పర్కాల శ్రీనివాస్ రెడ్డి, డోర్నకల్ టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నున్నా రమణ, పొన్నాల యుగంధర్, ఆసిఫ్ అలీ, దాసరి రాజేష్, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంపై అవగాహన పెంచుకోవాలి

**వరంగల్ ప్రభాతవార్త నవంబర్ 26:** విద్యార్థి దశనుండే రాజ్యాంగ చట్టంపై అవగాహన పెంచుకోవాలని ఎ.వి.వి కళాశాల ప్రిన్సిపాల్స్ సంజీవరావు. డా.భుజెందర్ రెడ్డిలు అన్నారు. శనివారం కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆద్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కళాశాల ప్రిన్సిపల్స్ ముఖ్య అతిదిగా పాల్గోని రాజ్యాంగ సృష్టికర్త బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోజు మనం నడిపిస్తున్న రాజ్యాంగం బాబాసాహెబ్ అంబేద్కర్ రూపకల్పన అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించి బారతదేశ అసమానతలు రూపుమాపడానికి రాజ్యాంగంలో పేద వర్గాల వారికి రిజెర్వేషన్‌లు కల్పింబడ్డదని కొనియాడారు. ఆయనను స్మరించుకోవడం భారతీయ పౌరుల భాద్యత అని తెలిపారు. విధ్యార్థులు ఇప్పటి నుండే చట్టాలపై రాజ్యాంగ నియమాలపై అవగాహన రావాలంటే ఉన్నత విధ్యతోనే సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఆద్యాపక బృందం, ఎన్ఎస్ఎస్ వాలంటీరీలు నిఖిల్, శివ,వీరభద్ర, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## కళా ఉత్సవ్ పోటీలకు ఎంపికైన చల్వాయి విద్యార్థి



**ములుగు, నవంబర్ 26, ప్రభాతవార్త :** జడ్పీహెచ్ఎస్ చల్వాయి పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థి పెండెల విజయ్ రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ పోటీలకు ఎంపికయ్యారు. ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కళా ఉత్సవ్ పోటీలో పాల్గొని పిట్టలదొర ఏకపాత్రాభినయం ప్రదర్శించి జిల్లా స్థాయిలో ప్రథమంగా నిలిచాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విజయ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మొలుగూరి రమేష్, ఉప్పుతల ప్రసాద్, దామరాజు సమ్మయ్య, చల్లగురుగుల మల్లయ్య, బూత్కూరి శ్యాం సుందర్ రెడ్డి, అందె రమాదేవి, భూక్య సరిత, సుతారి మురళీధర్, ముదుంబ వెంకటరమణ మూర్తి, రాయబారపు దీప్తి, కొత్త వెంకటేష్ లు పాల్గొన్నారు.

## విధుల పట్ల అంకిత భావంతో రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాలి

### మానుకోట జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్



**మహబూబాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త:** జిల్లాలో పోలీసు యంత్రాంగం తమ విధుల పట్ల అంకిత భావంతో రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జాతీయ రాజ్యాంగ దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీసు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించి అనంతరం ఎస్పీ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల క్రితం బ్రిటిషు పాలనలో ఉన్న భారతదేశానికి ఎందరో మహాత్ముల త్యాగఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందని స్వాతంత్ర్యం మరో రెండు సం॥ల తర్వాత రాజ్యాంగ రూపకల్పన చేయడం జరిగిందన్నారు. రాజ్యాంగ నిర్మాణంలో డా॥ బి.ఆర్ అంబేద్కర్‌తో పాటు అనేకమంది మేధావుల కృషి ఉందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదం పొందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు సదయ్య, జనార్ధన్ రెడ్డి, ఆర్ఐలు నర్సయ్య, లాలుబాబు, సురేష్, ఫణీందర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థి



**జఫర్‌గడ్, నవంబరు26 ప్రభాతవార్త :** మండలకేంద్రంలోని న్యూ సన్‌షైన్ స్కూల్‌కు చెందిన విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడని పాఠశాల ప్రిన్సిపాల్ షేర్ల రవి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ జిల్లాలో జరిగిన జిల్లాస్థాయి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ సెమినార్లో న్యూసైన్‌షైన్ పాఠశాలకు చెందిన ఐదవ తరగతి విద్యార్థి మణికంఠ జిల్లాస్థాయిలో డిగ్రీస్ ఆఫ్ బర్త్ ఇన్ మై విలేజ్ అనే అంశంపై రాష్ట్రస్థాయిలో ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ అంశంపై రాష్ట్రస్థాయికి ఎంపికవడంపట్ల పాఠశాల అధ్యాపకబృందం ఆనందం వ్యక్తంచేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకోవడం జరిగిందని తెలిపారు.

# రైతులు సమీకృత వ్యవసాయాన్ని చేపట్టాలి

## కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా.రాజన్న




**మామునూర్ ప్రభాతవార్త నవంబర్ 26:** రైతులు సమీకృత వ్యవసాయాన్ని చేపట్టాలని కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా.రాజన్న అన్నారు. శనివారం మామునూర్‌లోని కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ పరిశోదన మండలి నిర్దేశించిన జల శక్తి అభియాన్ పథకం ప్రధాన అంశంగా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా విస్తరన అదికారి డా.మహెందర్, విశిష్ట అతిదిలుగా డా.ఏకాంబరం పాల్గొని కిసాన్ మేళలో ఏర్పాటు చేసిన స్టాల్లను ప్రారంభించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత తరునంలో వాతావరనానికి లనుగునంగా సమీకృల వ్యవసాయం చేపట్టాలని సూచించారు. జల వనరులు తగ్గే సమయంలో రైతులు నీటి వినియోగాన్ని తగ్గించాలని వ్యవసాయంతో పాటు కోళ్ల గొర్లు మేకలు లాంటివి నెంనొందించుకోవాని అన్నారు. ఆయిల్ ఫామ్ మిషన్ కింద ఆయిల్ తోటలను సాగు చేసుకోవాని, పూర్వకాలంలో చేసిన విదంగా పాడిపంటలు కలుపుకోని అదిక లాభాలను గడించాలని అన్నారు. వ్యవసాయంలో ప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడీలను వినియోగించు కోవాలని, పంటలను పశువులను చార్ట్స్ రూపంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు డా.అరుణ జ్యోతి, డా.సౌమ్య, డా.శశాంక్, డా.సాయికిరణ్, డా.గణేశ్, డా.రాజు, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ పురుషోత్తం బోదన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

# దేశసేవ ఎంతో గొప్పది

## -తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**ప్రభాతవార్త పోచమ్మమైదాన్**

సాయుధ బలగాలకు చెందిన నిజ జీవిత సూపర్ హీరోలను ప్రతి సంవత్సరం డిసెంబర్ 7న భారత దేశ పతాక దినోత్సవం సందర్బంగా సత్కరిస్తారు. దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన వీర సైనికులు వారి కుటుంబాలకు అమరవీరుల వారిపై ఆధారపడిన వారిని చూసుకునే బాధ్యతలు పౌరులు స్వీకరించడానికి అనుమతిస్తుంది. ఈ సందర్భంగా సీకేఎం కళాశాల ఎన్సీసీ విద్యార్థులు అమరవీర సైనికుల గురించి విరాళాలు సేకరించే కార్యక్రమంలో భాగంగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన వారి త్యాగాలను సైనిక కుటుంబాలకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని తెలుపుతూ తన వంతుగా విరాళం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎన్సీసీ విద్యార్థులు చిన్న వడ్డేపల్లి చెరువు సమీపంలో పునీత్ సాగర్ అభియాన్ కింద శ్రమదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ కార్పోరేటర్ కావటి కవిత, చందా విజయ్ కుమార్, సుధాకర్ రెడ్డి, చందా శ్రీకాంత్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.శశిధర్ రావు, కళాశాల ఎన్సీసీ ఆఫీసర్ కెప్టెన్ డాక్టర్ పి.సతీష్ కుమార్, డివిజన్ అధ్యక్షులు సోలరాజు గణపతి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ లక్ష్యాలను కాపాడుకోడుకోవాలి

## కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు అరూరి కుమార్

**మామునూర్ ప్రభాతవార్త నవంబర్ 26:**

రాజ్యాంగ రూపకర్త డాక్టర్ అంబేడ్కర్ రాజ్యంగం దినోత్సవం సంధర్బంగా మరంగల్ కార్పోరేషన్ ప్రాంగనంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులు అర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ 73 ఏల్ల రాజ్యాంగ అమలులో దళితులపై అనేక రకాలుగా దాడులు జరుగుతున్నాయని, ప్రభుత్వాలు ఎన్నికల్లో ధలితులకు ఇచ్చిన హమీలను మర్చిపోయారని, ధళిత బందు రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి ఇవ్వాలని 300వందల యూనిట్ల విధ్యుత్ ఉచితంగా ఇచ్చేల చచేయాలని అన్నారు. ధలితులు ఎదురుకుంటున్న సమస్యలపై కెవిపిఎస్ అనేక పోరాటాలు చేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాఅధ్యక్షుడు ఉసిల్ల కుమార్, జిల్లా నాయకులు జన్ను ప్రవీణ్, దేవరకొండ రాము, ఇమ్మడి శ్రీనివాస్, జన్ను ప్రవీణ్, దేవరకొండ శ్రీనివాస్. ఉదయ్ పాల్గొన్నారు.



# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**వేలేర్ ప్రభాతవార్త నవంబర్ 26**

వేలేర్ మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మరిజె నర్సింగారావు డా.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించడానికి డా.అంబేద్కర్ అధ్యక్షతన 11నెలల 18రోజులు పటిందని అన్నారు.

రాజ్యాంగ రచన 1949 నవంబర్ 26న పూర్తి అయినప్పటికి 1950 26న అప్పటి జాతీయ నాయుకులు చేసిన సంపూర్ణ స్వాతంత్ర్యం తీర్మానానికి చిహ్నంగా జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సమ్మిరెడ్డి, జెడ్పిటీసి చాడ సరిత విజేందర్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కాయిత మాధవ రెడ్డి, ఎంపిటిసి వెంకటేశ్వర్లు, కో ఆప్షనన సభ్యులు జానీ, గ్రామ శాఖ అధ్యక్షులు భైరి శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు గోవంద సురేష్, నాయకులు జోగు ప్రసాద్, అశోక్, కొడూరి రవి. దశరథం, ప్రభాకర్, దార దినేష్, కిరణ్ పాల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరుకైన వీధిలో విచ్చలవిడిగా డబ్బాలు

## ఇబ్బందులు పడుతున్న స్థానికులు

## చోద్యం చూస్తున్న బల్దియా అధికారులు పట్టించుకోని కార్పోరేటర్

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

వరంగల్ మహనగరం 28వ డివిజన్‌లోని డాల్ఫిన్ వీధిలో గత కొంతకాలంగా చరవాణి రిపేరింగ్, విడిభాగాల అమ్మకాల వ్యాపార సముదాయాలతో అత్యంత రద్దీగా ఉండే ప్రాంతం, సుధీర ప్రాంతాల నుండే కాక ఇతర రాష్ట్రాల నుంచి జీవనోపాధికై ఎంతో మంది కిరాయిల భారం మోస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. కనీసం గల్లీ మొదటి నుంచి చివరి వరకు వాహనం పోవాలంటే ఒక్కోసారి సుమారు 20 నిమిషాలకు పైగా పడుతుందని అలాంటి వీధి గల్లీ ప్రారంభంలోనే వ్యాపార సముదాయాల ఎదుట ఎటువంటి అనుమతులు లేని స్థలంలో వారి ఇష్టానుసారం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పక్కనే ఇనుముతో తయారు చేసిన డబ్బాలు వేయడంతో స్థానికులు, వాహనదారుడు భయాందోళనలకు గురవుతున్నామని అంతేకాకుండా స్థానిక ప్రజలు, వాహనాలు వీధిలోకి వెళ్లి రావాలంటే ఎంతో ఇబ్బందిగా ఉండే ఇరుకైన గల్లీలో ఇంత విచ్చలవిడిగా డబ్బాలు వేయడం వల్ల చాలా ఇబ్బందులు ఎదురతాయని స్థానికులు వాపోతున్నారు. గతంలో ఇలాంటి డబ్బాలు వేయడం వల్ల స్థానికులకు ఇబ్బందులు, వాహనాల ట్రాఫిక్ జామ్‌తో తీవ్ర ఇబ్బందులు కలిగినందున స్థానికులు అందరం కలిసి మాజీ మేయర్ గుండ ప్రకాష్‌కు వివరించగా వెంటనే డబ్బాలను తీయించడం జరిగిందని వారు తెలిపారు. ప్రస్తుతం ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించి ఆ ఖాళీ స్థలంలో ప్రజలకు అనుకూలంగా వ్యాపారస్థులకు, మహిళలకు ఇబ్బందులు కలగకుండా మరుగుదొడ్లను నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌కు ఇటీవల వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తప్పకుండా ప్రజల సౌకర్యార్థం మరుగుదొడ్డిని నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయంపై స్థానిక కార్పోరేటర్ గందె కల్పన నవీన్‌ను సంప్రదించిన ఎటువంటి ప్రయోజనం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.





# రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలి

## నగర మేయర్ గుండు సుధారాణి - అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన మేయర్, ఉప మేయర్, అధికారులు

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

భారత రాజ్యాగం స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో బల్దియా జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నగర మేయర్ గుండు సుధారాణి ముఖ్య అతిథిగా హాజరై రాజ్యాంగ స్ఫూర్తి ప్రధాత, నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్‌తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డిప్యూటీ కమీషనర్ అనిసుర్ రషీద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ 1949లో రాజ్యాంగ సభలో భారత రాజ్యాంగాన్ని ఆమోదించడం జరిగిందని తెలిపారు. 2015 నుంచి నవంబర్ 26న భారతరాజ్యాంగ దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుందని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125వ జయంతిని పురస్కరించుకొని 2015 నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాన్ని నడిపిస్తున్న రాజ్యాంగం భారత రాజ్యాంగమని అందుకే మన రాజ్యాంగ గొప్పదనాన్ని గుర్తు చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు. వివిధ కులాల, మతాల సంస్కృతులు, వివిధ ప్రాంతాల భారతీయులు శాంతియుతంగా జీవిస్తున్నారంటే అది రాజ్యాంగ ఫలమేనని, 1949 నవంబర్ 26న రాజ్యాంగ రచన కమిటీ అధ్యక్షులు బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ పరిషత్‌కు అందజేసిన క్రమంలో భారత రాజ్యాంగం ఆమోదం పొందడం జరిగిందని, ప్రపంచ దేశాల రాజ్యాంగాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు మన రాజ్యాంగాన్ని రచించారని, రాజ్యాంగ రచనలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దార్శనికత నేటికి సజీవంగా ఉందని, రెండు సంవత్సరాల కృషి ఫలితంగా 1949 నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్‌కు భారత రాజ్యాంగాన్ని అందజేశారని తొలి నాళ్లలో 395 నిబంధనలు 8 షెడ్యూళ్లు ఉన్న రాజ్యాంగం తదనంతర కాలంలో 450 నిబంధనలు 12 షెడ్యూళ్లుగా మారింది. భారత రాజ్యాంగాన్ని ప్రపంచలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా రూపొందించడంలో అంబేద్కర్ కీలకపాత్ర పోషించారని, విదేశీ రాజ్యాంగంలో ఉన్న అంశాలనే కాక భారతదేశానికి పనికి వచ్చే ప్రజాస్వామ్య లౌకిక అంశాలతోపాటు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను రాజ్యాంగలో



జనగామ వార్త

## 29న ప్రధానమంత్రి ఉపాధికల్పన పథకంపై అవగాహన సదస్సు

**జనగామ టౌన్, నవంబరు26 ప్రభాతవార్త :**

ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకం పరిశ్రమలు సేవారంగం యూనిట్లు స్థాపించుటకు ఈనెల 29(మంగళవారం)న ఉదయం 10.30గంటలకు జనగామ జిల్లా పరిషత్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల అధికారి శనివారం ఒకప్రకటనలో తెలిపారు. ఈ ఉపాధికల్పన లో రూ.20లక్షల వరకు బ్యాంకుల రుణాల ద్వారా అందించడం జరుగుతుందని, అలాగే పదిలక్షల పైబడిన ఉత్పత్తుల యూనిట్ లేదా ఐదులక్షల పైబడిన సేవా యూనిట్ నెలకొల్పుటకు అభ్యర్థులకు కనీసం 8వ తరగతి ఉత్తీర్ణత ఉండాలని తెలిపారు. ఈ పథకం కింద 5లేదా 10శాతం లబ్ధిదారులకు వాటా కాగా, 15నుంచి 30శాతం రాయితీలు కల్పిస్తుందని తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు అందుకోసం జిల్లాలోని ఎస్సీ,ఎస్టీ, బీసీ,ఓబీసీ,ఓసీ మహిళలు, వికలాంగులు, మాజీ సైనిక ఉద్యోగులు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని అవగాహన కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆయన పేర్కొన్నారు.

## ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి

**జఫర్‌గడ్, నవంబరు26 ప్రభాతవార్త :**

18సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటుహక్కును పొందాలని తహసీల్దార్ స్వప్న అన్నారు. శనివారం మండలంలోని తిమ్మంపేట బీఎల్‌వో



సెంటర్‌ను తనిఖీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఓటర్ల ప్రత్యేక నమోదు కార్యక్రమం ఈనెల 26,27, డిసెంబరు 3, 4తేదీలలో అన్ని పోలింగ్ కేంద్రాలలో జరుగుతుందని, ఖచ్చితంగా హాజరై ఓటుహక్కు నమోదుచేయించుకోవాలని సూచించారు. ప్రతీ బీఎల్‌వోలు ఫారం -6,6బి,78, మాన్యువల్ మీ పోలింగ్‌స్టేషన్‌కు సంబంధించిన 18సంవత్సరాలు నిండిన ప్రతీ యువతను గుర్తించి వారికి ఓటుహక్కు కల్పించుటకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ఐ అనిల్, పాల్గొన్నారు.

## 18ఏళ్లునిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదుచేసుకోవాలి

**పాలకుర్తి, నవంబరు26 ప్రభాతవార్త :**

18సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటుహక్కును పొందాలని నియయోజకవర్గ ఈఆర్వో రాధిక రమణి అన్నారు. శనివారం మండలంలోని పలు బీఎల్‌వో సెంటర్‌ను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్ల ప్రత్యేక నమోదు కార్యక్రమం ఈనెల 26,27, డిసెంబరు 3, 4తేదీలలో అన్ని పోలింగ్ కేంద్రాలలో జరుగుతుందని, ఖచ్చితంగా హాజరై ఓటుహక్కు నమోదుచేయించుకోవాలని సూచించారు. ప్రతీ బీఎల్‌వోలు ఫారం -6,6బి,78, మాన్యు వల్ మీ పోలింగ్ స్టేషన్‌కు సంబంధించిన 17సం వత్సరాలు నిండిన ప్రతీ యువతను గుర్తించి వారికి ఓటుహక్కు కల్పించుటకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఓటరుజాబితాలో మీ పేరును పరిశీలి ంచుకో వాలని సవరణలకు ఫారం 8 నింపాలని సూచించారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## జిల్లాను పచ్చదనంతో నింపాలి

### -ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ జిల్లాను పచ్చదనంతో నింపాలని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. శనివారం జనగామ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి ఆయన హరితహారంపై జనగామ నియోజకవర్గం పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలో హైవే వెంబడి రోడ్లకు ఇబ్బందులు లేకుండా చెట్లను పెంచాలని అన్నారు. నాటిన మొక్కలను సంరక్షించేందుకు హరిత సైనికులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మొక్కలు నాటడంలో జనగామ జిల్లాను రాష్ట్రంలో మొదటిస్థానంలో నిలుపాలని, హైవేల వెంబడి మల్టీలేయర్ ఎవెన్యూ ప్లాంటేషన్ చేయాలని చనిపోయిన మొక్కలచోట వెంటనే కొత్తవి నాటాలని అన్నారు. నాటిన మొక్కలను ఎలా సంరక్షించాలో ప్రాక్టికల్‌గా పంచాయతీ కార్యదర్శులకు ఎమ్మెల్యే చూపించారు. గ్రామస్థాయిలో గ్రామ కార్యదర్శులు ఇతర సిబ్బంది వారం రోజులు ఈ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని, మొక్కల సంరక్షణ వాటి ప్రాముఖ్యతకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. నాటిన మొక్కలను తాను స్వయంగా పరిశీలిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. రోడ్లకు ఇరువైపులా మార్కింగ్ చేసి ఆరుఫీట్ల పైబడిన రావి, వేప తదితర చెట్లు నాటాలని, ఈజీఎస్ పనులు, జంగిల్‌కటింగ్ క్లియరెన్స్, సాసరింగ్, వాటరింగ్, బయోఫినిషింగ్ చేయాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లో జనగామ జిల్లాను పచ్చదనంతో నింపాలని అందుకు అందరు క్షేత్రస్థాయిలో పనిచేయాలని అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి అనేక పథకాలు నిర్వహిస్తుందని, పంచాయతీరాజ్ చట్టం పక్కాగా అమలు చేయాలన్నారు. ప్రతీ శుక్రవారం హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలను నివేదిక పరిశీలిస్తానని అందుకు ఎలాంటి డివియేషన్ లేకుండా చర్యలు తీసుకోవాలని ప్లాంటేషన్ మొక్కలను సంరక్షించాలని ఆయన అన్నారు. జనగామ-సిద్దిపేట రోడ్డులో మొక్కలు సంరక్షించాలని ఆయన అన్నారు. గ్రామస్థాయిలో సానిటేషన్, పీపీవీలు, బీపీవీలు, వైకుంఠ ధామాలు, సెగ్రిగేషన్‌షెడ్స్, ఈజీఎస్ పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి గ్రామాల పరిశుభ్రతకు అందరు క్షేత్రస్థాయిలో విధిగా పర్యటనలు చేయాలని ఎంపీడీవోలను, పంచాయతీ కార్యదర్శులను అదనపు కలెక్టర్ ఆదేశించారు.



## ఘనంగా అంబేద్కర్ పునఃప్రతిష్ట వేడుకలు

### -అంటరాని తనాన్ని రూపుమాపిన గొప్పవ్యక్తి
### -ఆయన భిక్షవల్లే నేను ఈస్థాయిలో ఉన్నా
### - ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

**స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు26 ప్రభాతవార్త :**

భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక బస్టాండ్ వద్ద సర్పంచ్ టి.సురేష్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ముందుగా స్థానిక జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్దనుంచి బస్టాండ్ వరకు కోలాటాలు, డోలు, డప్పువాయిద్యాలు, డీజేలతో విచిత్ర వేషధారణలతో పెద్దఎత్తున ర్యాలీగా వెళ్లారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి విగ్రహానికి పాదాభివందనాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యేమాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు బీఆర్.అంబేద్కర్ రాజ్యాంగం రచించారని తెలిపారు. దళితుల విముక్తికొరకు పోరాటం చేస్తూ తన కుటుంబ సభ్యులను త్యాగం చేసిన మహానుభావుడు అంబేద్కర్ అని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం రచించి ప్రపంచ మేధావి అయ్యారని తెలిపారు. రాజ్యాంగంలో పురుషులతో సమానంగా మహిళలకు హక్కులు కల్పించిన మహిళ బాంధవ్యుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఆయన కల్పించిన రిజర్వేషన్ల వలన తాను పిల్లల డాక్టర్‌గా, ఎమ్మెల్యేగా తెలంగాణ రాష్ట్రానికి తొలి ఉపముఖ్యమంత్రి అయ్యానని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, నిమ్మ కవితారెడ్డి, చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, జడ్పీటీసీలు చాడ సరితారెడినడ, ఇల్లందుల బేబిశ్రీనివాస్, బొమ్మిశెట్టి సరితా బాలరాజు, వైస్‌ఎంపీపీ చల్లాసుధీర్‌రెడినడ, మండల అధ్యక్షులు మాచర్ల గణేష్, జిల్లానాయకులు కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, గడ్డమీది వెంకటస్వామి, ఆకుల కుమార్ పాల్గొన్నారు.



## సెయింట్‌మెరీస్‌లో జరిగే చెకుముకి సైన్స్ జిల్లాస్థాయి పోటీలను విజయవంతం చేయాలి

**జనగామ, నవంబరు26 ప్రభాతవార్త :**

చెకుముకి సైన్స్ జిల్లాస్థాయి పోటీలను విజయవంతం చేయాలని జెవీవీ జిల్లా కన్వీనర్ బండోజు శ్రీనివాసాచారి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను విజయవంతంగా నిర్వహించామని, జిల్లాస్థాయి పోటీలకు మండలస్థాయిలో గెలుపొందిన విద్యార్థులను పంపించాల్సిందిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మోడల్‌స్కూల్, కేజీబీవీ, ప్రైవేటు స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు, స్పెషల్ ఆఫీసర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు, సీఆర్‌టీలకు తెలియచేశారు. మూడవ అంచె పోటీలను ఈనెల 27న (ఆదివారం) హైదరాబాద్ రోడ్డులోని సెయింట్ మేరీస్‌స్కూల్ నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ పోటీలలో మండలస్థాయిలో ప్రథములుగా నిలిచిన టీమ్స్ పాల్గొంటాయని, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు చెందిన తెలుగు, ఇంగ్లీష్‌మీడియంలకు రిజిస్ట్రేషన్ సమయం ఉదయం 9గంటల నుంచి 9.30గంటల వరకు అని, ప్రారంభ సమావేశం ఉదయం 10గంటలకు అని, జిల్లాస్థాయి చెకుముకి పరీక్ష సమయం ఉదయం 11.00గంటల నుంచి 12.00గంటల వరకు ఉంటుందన్నారు. భోజన విరామం 12.30 గంటలనుంచి 1.30గంటల వరకు అని, స్టేజ్ క్విజ్ 1.30గంటల నుంచి 3.30గంటల వరకు అని, ముగింపు సమావేశం 3.30గంటల నుంచి 4.30గంటల వరకు ఉంటుందన్నారు. జిల్లాస్థాయి పోటీలకు హాజరై విద్యార్థులకు, గైడ్ టీచర్లకు మధ్యాహ్నాభోజనం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## సిగ్నల్ పాయింట్ ఏర్పాటు చేయాలి

**స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు26 ప్రభాతవార్త :**

స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని బస్టాండ్‌సర్కిల్ వద్ద సిగ్నల్ పాయింట్ ఏర్పాటుచేయాలని కాంగ్రెస్‌పార్టీ వరంగల్ ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొలిపాక సతీష్ డిమాండ్ చేశారు. శనివారం సతీష్ మాట్లాడుతూ నేషనల్ హైవే బ్రిడ్జి వలన స్టేషన్‌ఘన్‌పూర్ ప్రజలు, వ్యాపారస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. బ్రిడ్జివలన స్టేషన్‌ఘన్‌పూర్ రెండుముక్కలుగా విడిపోయిందన్నారు. దీంతో స్థానిక ప్రజలు, పక్కల గ్రామస్థులు, ప్రయాణీకులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, రోడ్డు దాటాలంటే తాటికొండ క్రాస్ నుంచి తిరిగి రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని,చివరకు ఆర్‌టీసీ బస్‌లు కూడా అదేవిధంగా వస్తున్నాయని పేర్కొన్నారు. కొన్ని బస్సులు ఆగకుండా వెళ్లుతున్నాయని దీని వలన ప్రజలతోపాటు ఆర్‌టీసీ వారికి కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. బస్టాండ్ పక్కన ఉన్న చిరు వ్యాపారులకు వ్యాపారం నడవక వారి జీవన విధానం ఆగమ్య గోచరంగా ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మధ్యలో వర్గవిబేధాల వల్ల ఘన్‌పూర్ పట్టణాన్ని భ్రష్టు పట్టించారని ప్రజల సమస్యలు పక్కనపెట్టి వారి స్వలాభం కోసం రాజకీయాలు చేయడం మానుకుని వెంటనే బస్టాండ్ వద్ద సర్కిల్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్ ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అవసరం అయితే అఖిలపక్షం ఏర్పాటు చేసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేకల మల్లేశం, కోల శ్రీనివాస్, మామిండ్ల శ్రీనివాస్, సంతోష్, సుమన్‌నాయక్, రాజేష్‌రెడ్డి, నరేష్, పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తిని కలిగి ఉండాలి

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు**

**కన్నం యుగదీశ్వర్**

**-కాటారంలో బిజెపి**

**ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం**

*కాటారం, నవంబర్ 26, ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తిని కలిగి ఉండాలని, పౌరులు హక్కులతో పాటు బాధ్యతలు కూడా సక్రమంగా నిర్వర్తించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు కన్నం యుగదీశ్వర్, బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. ఈమేరకు కాటారం ప్రధాన కూడలిలో శనివారం భారత రాజ్యాంగం దినోత్సవాన్ని పురస్కరించుకొని బిజెపి కాటారం మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు



వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ..73సంవత్సరాలకు పూర్వ దేశం అట్టడుగు స్థాయి నుండి ప్రపంచంలోనే అగ్ర దేశంలాగా ప్రయాణిస్తుందని తెలిపారు. దీనికి నిదర్శనమే అంబేద్కర్ రాజ్యాంగ పుణ్యమేనని వారన్నారు. కుల, మత, వర్గ, లింగ, ప్రాంత వివక్షత లేని దేశంగా రాజ్యాంగం వల్లే సాధ్యం అయ్యిందని అన్నారు. కేసిఆర్ ట్యాంక్ బండ్‌పై 125అడుగుల విగ్రహం పెడతామని ఇచ్చిన మాటను విస్మరించారని అన్నారు. ఈకార్యక్రమంలో కాటారం సబ్ డివిజన్ పరిధిలోని మండలాల అధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి, మల్కా మోహన్‌రావు, సిరిపురం శ్రీమన్నారాయణ, పిలుమారి సంపత్, మండల ఇంచార్జ్‌లు దుర్గం తిరుపతి, ఉడుముల విజయ రెడ్డి, పాగే రంజిత్ కుమార్, పట్టణ అధ్యక్షులు కొండ రాయమల్లు, మండల ప్రధాన కార్యదర్శులు పూసాల రాజేంద్రప్రసాద్, గంట అంకయ్య, తోడే శ్రీనివాస్ రెడ్డి, సూరం మహేష్ రెడ్డి, మేడిపల్లి పూర్ణచందర్, పసుల శివ, ఉపాధ్యక్షులు మంత్రి సునీల్, సీనియర్ నాయకులు బోగోజు శ్రీనివాస్, జాడీ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నారం వరద బాధితులకు న్యాయం చేకూర్చాలి

**-కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య**

*కాటారం, నవంబర్ 26, ప్రభాతవార్త*

కాటారం మండలంలోని అన్నారం బ్యారేజీ వరద బాధితులు గుండ్రాత్‌పల్లి, దామెరకుంట, విలాసాగర్, గంగారం రైతులకు పంటముంపు పంట ముంపు పరిహారం అందించి, శాశ్వత పరిష్కార మార్గం చూపాలని కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య ఐబి ఈఈ యాదగిరిని కోరినట్లు తెలిపారు. ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు శనివారం ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమై బ్యాక్ వాటర్‌తో పంటలు మునగకుండా కట్ట పొడవు పెంచి రైతులను ఆదుకోవాలని కోరారు. రూ. 200కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేశామని, ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నట్లు ఈఈ యాదగిరి తెలిపారు.



ప్రాజెక్టు సామర్థ్యం, పనితీరును అధికారులు వివరించారు. రానున్న వర్షకాలం వరకు పనులు పూర్తి చేస్తామని ప్రాజెక్టు ఈఈ యాదగిరి తెలిపినట్లు ప్రకటించారు. ఎంపిపి సమ్మయ్యతో పాటు యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కడారి విక్రమ్, డిఈలు సతీష్, రామ్‌చందర్ తదితరులు ఉన్నారు.

# కార్పోరేట్లకు కట్టబెట్టేందుకే అటవీ హక్కుల చట్టం ఉల్లంఘన

**-ఆదివాసీ పోడ్ సాగుదారుల**

**హక్కులు కాలరాస్తున్న ప్రభుత్వాలు**

**-అటవీశాఖ ప్రభుత్వం**

**దొంగనాటకం ఆడుతున్నాయి**

**-గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష,**

**కార్యదర్శులు సూదుల శంకర్,**

**పోలం రాజేందర్**

*కాటారం, నవంబర్ 26, ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయంలో సూదుల శంకర్ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం అధ్యక్షుడు కార్యదర్శులు మాట్లాడుతూ..ప్రస్తుతం జరుగుతున్న పోడు భూముల గ్రామ సభలు చట్ట ప్రకారం జరుగడం లేదన్నారు. అటవీ హక్కుల చట్టాన్ని ఉల్లంగించి చట్ట విరుద్ధంగా గ్రామసభలో దరఖాస్తులకు సంబంధించిన భూములపై, అధికారులు చేసిన సర్వేపై చర్చించకుండా ఏకపక్షంగా ఫారెస్ట్ అధికారులు శాటిలైట్ ఆధారంగా నిర్ణయాలు చేసి తీర్మానాలు చేయడం ఆదివాసీ పోడ్ సాగుదారుల హక్కులు



కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ అధికారులే పూర్తి నిర్ణయాలు చేసినప్పుడు గ్రామసభకు ఎక్కడ ప్రాధాన్యత ఉందని వారు ప్రశ్నించారు. గ్రామ సభలో ఒక క్లైమ్స్ పై చర్చించేటప్పుడు ఏదైనా రెండు పాక్షాలు చూపిన హక్కు పత్రానికి అర్హులు, కానీ దరఖాస్తుదారుడు తన సాక్ష్యాలను చూపించుకునే అవకాశం ఇవ్వకుండా ఎఫ్ఆర్సీ కమిటీతో చర్చించకుండా ఫారెస్ట్ అధికారులు ప్రభుత్వం రెండు కలిసి దొంగనాటకం ఆడుతున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజలు ఎవరే కూడా బాధపడటానికి వీలులుదని ఆత్మగౌరవంతో బతికే తెలంగాణను సహకారం చేసుకుందామని మాట్లాడిన కేసిఆర్, పోడు సాగుదారుల హక్కులన్నీ కాలరాస్తున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం, ఈచర్యలన్నీ కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న అటవీ సంరక్షణ నియమాలలో భాగంగానే కేసిఆర్ ప్రభుత్వం కూడా బిజేపికి సహకరిస్తుందని లేకపోతే ఇంత పెద్ద మొత్తంలో పట్టాలు రాకుండా చేస్తున్నారంటే బహుళ జాతి కంపెనీలకు కార్పోరేట్ శక్తులకు భూములను తాకట్టు పెట్టేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నాయని మండిపడ్డారు. అటవీహక్కుల చట్టం ప్రకారం అర్హులైన వారందరికీ హక్కుపత్రాలు వచ్చేవిధంగా చర్యలు తీసుకోకపోతే ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈసమావేశంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దయ్యం వినోద్, జిల్లా కమిటీ సభ్యులు తడెండ్ల శ్రీను, కుం.మ్, బుదూరం, మడకం రామయ్య, జిల్లా కమిటీ ఆహ్వానితులుగా అసోదల కుమార్, బిల్లం శరత్, పెద్ది శేఖర్ తదితరులు ఉన్నారు.

## కాటారం వార్త

## మృతుల కుటుంబాలకు పరామర్శ

*భూపాలపల్లి రూరల్, నవంబర్ 26, ప్రభాతవార్త*



భూపాలపల్లి మండలంలోని పలు మృత కుటుంబాలను శనివారం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు పరామర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. మండలంలోని కమలాపూర్ గ్రామానికి చెందిన సాగర్, రాంపూర్ గ్రామానికి చెందిన నలబోతుల లక్ష్మయ్యలు ఇటీవల చనిపోగా వారి కుటుంబాలను కలిసి సానుభూతిని తెలిపారు. ఆయన వెంట నాయకులు అంబాల శ్రీనివాస్, తోట సంతోష్, వెంకటస్వామి, నరసింహాస్వామి, సమ్మయ్య, అంజీ, రమేష్, లక్ష్మన్, తదతరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ వీరాపూర్ మహిళ గ్రామ కమిటీ ఏర్పాటు

**-గ్రామ అధ్యక్షురాలుగా మంద మాధవి**

*కాటారం, నవంబర్ 26, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని వీరాపూర్ గ్రామ టిఆర్ఎస్ మహిళ కమిటీని టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆదేశాల మేరకు మండలంలోని గ్రామాలలో మహిళ కమిటీల బలోపేతం కోసం గ్రామ మహిళ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు టిఆర్ఎస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు డా.అలుబాక సుజాత తెలిపారు. గ్రామశాఖ మహిళ అధ్యక్షురాలుగా మంద మాధవి, ఉపాధ్యక్షులుగా గద్దల రమాదేవి, ప్రధాన కార్యదర్శిగా తోటపల్లి రమ, సంయుక్త కార్యదర్శిగా గద్దల స్వాతి, ప్రచార కార్యదర్శిగా గుంటి బుచ్చమ్మ, కోశాధికారిగా పెద్ది సమ్మక్క, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## డబుల్‌బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలపై విచారణ

*మహాదేవపూర్, నవంబర్ 26, ప్రభాతవార్త*

మహాదేవపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని బట్టికొట్టులో నిర్మితమైన డబుల్‌బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలపై శనివారం మహాదేవపూర్ మండల ప్రత్యేకాధికారి, జెడ్పీ సిఈఓ రఘువరన్ విచారణ జరిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..మహాదేవపూర్ గ్రామ పంచాయతీకి 45డబుల్ బెడ్‌రూం ఇండ్లు పూర్తయ్యాయని 21 నిర్మాణాలు ఇంకా పూర్తి కాలేదని, అదేవిధంగా బొమ్మాపూర్ గ్రామ పంచాయతీలో కూడా డబుల్‌బెడ్ రూం ఇండ్లను పరిశీలించి 23ఇండ్లు మంజూరు కాగా 21నిర్మాణాలు పూర్తి అయినట్లు రెండు ఇంకను పూర్తి కాలేదని తెలిపారు. వారితో పాటు ఎంపిపి బన్సోడ రాణిబాయి-రామారావు, జెడ్పీటీసీ గుడాల అరుణ-శ్రీనివాస్, ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, డివిజనల్ ఇంజనీర్ సాయిలు, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ వినయ్, సర్పంచ్ శ్రీపతి బాపు, పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

*మొగుళ్ళపల్లి,నవంబర్26,ప్రభాతవార్త:*



మండలంలోని మొట్లపల్లి ఉన్నత పాఠశాలలో ఎన్‌సిసి విద్యార్థులకు క్విట్ ఇండియా డే,ఫ్లాగుడే ఉత్సవాలను పురస్కరించుకోని శనివారం వ్యాస రచన పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో దేశ స్వాతంత్రం కోసం స్వాతంత్ర సమరయోదులు చేసిన పోరాటాలను, రాజ్యాంగం యొక్క విశిష్టతలను పాఠశాల ప్రాధానోపాధ్యాయులు సదానందం విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం వ్యాస రచన పోటిలలో గెలుపోందిన విద్యార్దులకు బహుమతులు అందజేశారు. ఎన్‌సిసి అదికారి జి.రాజయ్య, ఉపాధ్యాయులు బి.విరయ్య,ఉమారాణి,శ్రీదర్ స్వామి, మదుసుదన్, విద్యార్దిని, విద్యార్దులు తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్థులకు భారత రాజ్యాంగం పుస్తకాల పంపిణీ

*కోల్‌బెల్ట్, నవంబర్ 26, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియా సింగరేణి ఉన్నత పాఠశాలలో శనివారం భారత రాజ్యాంగ దినోత్సవంను పురస్కరించుకొని విద్యార్థులకు జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు భారత రాజ్యాంగం పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రాజ్యాంగంను గౌరవించాలని సూచించారు. అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం, అధికారులు ఎన్‌వి రావు, ఏరియా ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బందెల చందర్‌రావు, నాయకులు కిష్టస్వామి, పాల్గోన్నారు.

## ఆర్‌టిఐ కమీషనర్‌ను కలసిన సంతోష్ నాయక్

*భూపాలపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ఆర్‌టిఐ కమీషనర్ గుగులోత్ శంకర్ నాయక్‌ను సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గుగులోత్ సంతోష్ నాయక్ శనివారం మర్యాద పూర్వకంగా కలిసారు. ములుగు జిల్లా ఏటూరునాగారం పరిధిలోని ఆర్‌టిఐ పెండింగ్ కేసుల సమీక్ష సమావేశం నిర్వహించిన కమీషన్ శంకర్‌నాయక్‌కు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అతి చిన్న వయస్సులో గిరిజన జాతి నుంచి ఆర్‌టిఐ కమీషనర్‌గా ఉండటం మనందరికి గర్వకారణమని సంతోష్‌నాయక్ తెలిపారు.

## కలెక్టరేట్‌లో రాజ్యాంగ ప్రతిజ్ఞ

*భూపాలపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త*

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో ఉద్యోగులచే జాయింట్ కలెక్టర్ కూరాకుల స్వర్ణలత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీపీఓ సామ్యూల్, ఏవో మహేష్‌బాబు తదితర కార్యాలయ సిబ్బంది పాల్గోన్నారు.



# ప్రజలకు మెరుగైన సేవలను అందించాలి

*భూపాలపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త*

ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వర్టికల్ విభాగంలో ప్రతిభ కనబరచిన 32 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలు అందించి అభినందనలు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమని, అలాంటి శాఖలో ప్రతి అంశంపై జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. పోలీసులు ప్రజలకు మరింత మెరుగైన వేగవంతమైన నాణ్యమైన సేవలను అందించేందుకు ప్రయత్నించాలని అన్నారు. ప్రశంసా పత్రం




పొందిన వారిలో భూపాలపల్లి సీఐ సిహెచ్ రాజిరెడ్డి, కాళేశ్వరం, గణపురం, టేకుమట్ల ఎస్ఐలు లక్ష్మన్‌రావు, అభినవ్, రాజు, ఏఎస్ఐలు ప్రతాప్‌రెడ్డి, వెంకన్న, హెడ్ కానిస్టేబుల్స్ యాకయ్య, రాంమోహన్‌రావు, శ్రీనివాస్, రవికుమార్, కానిస్టేబుల్స్ అరుణ, సాంబశివరావు, స్వాతి, అనూష, సంతోష్, సారంగపాణి, మోహన్‌రావు, నేతాజీ, చంద్రమోహన్, కుమారస్వామి, హరీష్, వేణు, శ్రీధర్, శ్రీనివాస్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీనివాసులు, డీఎస్పీలు రాములు, రాంమోహన్‌రెడ్డి, కిషోర్‌కుమార్, ఇన్స్‌పెక్టర్ పెద్దన్నకుమార్ పాల్గోన్నారు.

# రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న బీజేపీ

*భూపాలపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త*

మనువాద నిచ్చెన మెట్ల సమాజంలో మమ్మల్ని వేల సంవత్సరాలు విద్యకు దూరం చేసిన మతోన్మాద బీజేపీ పార్టీ భారత రాజ్యాంగంకు తూట్లు పొడుస్తుందని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడారు. వేల సంవత్సరాల క్రితమే చదువుకున్న వారిని ఓర్వకుండా విద్యకు దూరం చేసారని, మతోన్మాద బీజేపీ పార్టీ లౌలిక దేశాన్ని హిందూ దేశంగా మారుస్తుందని అన్నారు. బిన్నత్వంలో ఏకత్వం గల దేశంలో మహ్మదీయుల ఆస్తులను ఆక్రమించుకుందామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మాటల



బట్టి దేశానికి ప్రమాదం పొంచి ఉందని అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, కార్మిక కర్షక ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా పాలన సాగిస్తుందని, విద్యా సంస్థల్లో రిజర్వేషన్ విధానంకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేట్ రంగంకు అప్పగించి రిజర్వేషన్‌లను అమలు కాకుండా చూస్తుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో మోసం చేస్తుందని, ఎస్సీ, ఎస్టీలకు ప్రమోషన్‌లు ఇవ్వకుండా జాప్యం చేస్తుందని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై దాడులు చేస్తూ మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నా పట్టించుకోవటం లేదన్నారు. మతతత్వ పార్టీ బీజేపికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షుడు ఎలికేటి రాజయ్య, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ రేణుకుంట్ల మహేష్, కార్యదర్శి పుల్ల సతీష్, అధికార ప్రతినిధి మేకల ఓంకార్, నాయకులు గంధం లచ్చయ్య, తిరుపతి, సంజీవ్ పాల్గోన్నారు.

# అంబేద్కర్ స్పూర్తిని అందరూ కొనసాగించాలి

*భూపాలపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త*

అంబేద్కర్ స్పూర్తిని అందరూ కొనసాగించాలని, సమాజంలోని పేద ప్రజల హక్కుల పరిరక్షణకు అంతా కలిసి కట్టుగా పనిచేయాలని భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వేడుకలు నిర్వహించగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ



భారతదేశంలో ప్రజాస్వామ్య పునాధి రక్షణలో రాజ్యాంగం అత్యున్నత పాత్ర పోషిస్తుందని అన్నారు. బిన్నత్వంలో ఏకత్వం చాటడంలో రాజ్యాంగం పనిచేస్తుందని, రాజ్యాంగ ఔనత్యం విలువలను ప్రతి ఒక్కరు కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అద్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి, టీపీసీసీ మెంబర్ చల్లూరి మధు, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, నాయకులు భువనసుందర్, కోట రాజబాబు, అంబాల శ్రీనివాస్, జడ్పీటీసీ శారద, కాటారం ఎంపిపి సమ్మయ్య, ఎన్‌ఎస్‌యుఐ జిల్లా అద్యక్షుడు బట్టు కర్నాకర్, నగునూరి రజనీకాంత్, గండు రమేష్, మహేందర్, రంజిత్, కిషోర్, హాఫీజ్, శ్రీనివాస్, సుభాస్, సురేష్, రాజు, సంతోష్, వెంకన్న పాల్గోన్నారు.

# ఘనంగా ఆప్ ఆవిర్భావ వేడుకలు

*భూపాలపల్లి రూరల్, నవంబర్ 26, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కమిటీ ఆద్వర్యంలో 10వ ఆవిర్భావ వేడుకలు జిల్లా ఇంచార్జీ నాగుల అరవింద్ ఆద్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం, భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వంద పడకల ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ అవినీతి అంతం నినాదంతో 10 ఏళ్ల క్రితం ఆప్ పార్టీని అరవింద్ కేజ్రివాల్




స్థాపించటం జరిగిందని, ఇతర రాష్ట్రాల్లో సైతం ఆప్ విస్తరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాడీ నితిన్, సంతోష్‌కుమార్, శ్రావన్‌కుమార్, దుర్గం తిరుపతి, రాకేష్, ఆసీఫ్, అస్లాం, అరుణ్, నాగుల శ్రావణ్, వంశీ, కార్తీక్ పాల్గోన్నారు.

# సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి

**- టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత**

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 26, ప్రభాతవార్త:*

కస్తూర్బా గాంధీ విద్యాలయాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల శ్రమ దోపిడీని అరికట్టి సమాన పనికి సమాన వేతనాలు అమలుచేసి సెలవు సర్వీసు నిబంధనలు వర్తింపచేయాలని, బోధన, బోధనేతర సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత డిమాండు చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారిత సమానత్వం, గొప్పలు మాట్లాడే ప్రభుత్వం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో పనిచేస్తున్న మహిళల శ్రమ దోపిడీ చేసి వివక్షతకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా వారి సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షులు సుంచు శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి పి. విష్ణువర్ధన్ రెడ్డి, బొల్లం శ్రీనివాస్, బల్లాష్ట రమేష్, కె. ఉప్పలయ్య, మహ్మూద్ అలీ, కె. శ్రీనివాస్, చీకటి ఉపేందర్, రాచకొండ ఉపేందర్, విద్యా సాగర్, రమేష్, రవీందర్, జయరాజ్, పాల్గొన్నారు.




# అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించిన గొప్ప వ్యక్తి డా॥ బి.ఆర్. అంబేద్కర్

**- మాజీ జెడ్పీటీసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు**

*మహబూబాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త:*

దేశంలో డా॥ బిఆర్ అంబేద్కర్ తను రచించిన రాజ్యాంగంలో అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించిన మహానుభావుడని మాజీ జెడ్పీటీసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తేజావత్ బెల్లయ్య నాయక్ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డా॥బిఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని ఆమోదించి దేశంలోని బడుగు, బలహీన జీవులకు వెలుగు నింపిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు వెంకట్ నాయక్, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి, ఒబిసి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నా సీతారాములు, పట్టణాధ్యక్షులు వీరభద్రం, ఎస్టీ సెల్ పట్టణ కార్యదర్శి శంకర్ నాయక్, కర్ణాకర్, యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగ చట్టాలను అమలు చేయాలి

**- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి**

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 26, ప్రభాతవార్త:*

భారత రాజ్యాంగంలో పొందుపర్చిన ప్రతి చట్టాన్ని పాలక ప్రభుత్వాలు అమలు చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో 73వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజ్యాంగ పరిరక్షణ, రిజర్వేషన్లను అమలు చేయాలనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి మోడీ పాలనలో దళిత జాతుల మీద దాడులు పెరిగిపోతున్నాయని, వెనుక బడిన కులాలకు రక్షణ లేకుండా పోతుందదని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు మత విద్వేశాలతో ప్రజలను రెచ్చగొడుతూన నిమ్న జాతులను నిర్లక్ష్యం చేస్తూ పాలన కొనసాగించటం సిగ్గుచేటన్నారు. రాజోయే రోజుల్లో రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి వచ్చేలా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యనమల కిరణ్, పట్టణ కార్యదర్శి మందుల మహేందర్, విజయ్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.



# బిజెపికి వ్యతిరేకంగా పోరాడుతుంటే టీఆర్‌ఎస్ ప్రభుత్వం అణచివేస్తుంది

**- సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం చినచంద్రన్న**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 26, ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతాంగ వ్యతిరేక చట్టాల రద్దు ఉద్యమం కొనసాగింపుగా సంయుక్త కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఛలో రాజ్‌భవన్ పిలుపును విఫలం చేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా కేసీఆర్ ప్రభుత్వం చేసిన అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం చినచంద్రన్న అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తుంటే అందుకు టీఆర్‌ఎస్ ప్రభుత్వం కేసులు పెట్టి అరెస్టు చేస్తుందని, ఇలాంటి ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలను ప్రజల్లో ఎండగడతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తపల్లి రవి, ఉమ్మగాని సత్యం, కె. భాస్కర్ రెడ్డి, పైండ్ల యాకయ్య, చేదాల ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల్లోకి మావోయిస్టులను రానీయవద్దు

**- ఏజెన్సీ ప్రాంత ప్రజల సమస్యలను తీర్చడమే పోలీసు ప్రధాన లక్ష్యం**

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్**

*బయ్యారం, నవంబర్ 26, ప్రభాతవార్త:*

జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంత ప్రజల సమస్యలను తీర్చడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ అన్నారు. శనివారం మండలంలోని పెద్దచెరువు సమీపాన కొత్తగూడెం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో వైద్యుల బృందం సహకారంతో ఉచిత మెగా వైద్య శిభిరాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోకి మావోయిస్టులను రానీయకూడదని ఏదైనా సమాచారం ఉంటే పోలీసులకు వెంటనే తెలపాలన్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఏజెన్సీ ప్రాంతాలలో నివసిస్తున్న గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో భాగంగానే వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో నివసించే ప్రజల సంక్షేమ అభివృద్ధి కొరకే జిల్లా పోలీస్ శాఖ నిరంతరం శ్రమిస్తుందని, అర్ధరాత్రి సమయంలో గ్రామాల్లోకి మావోయిస్టులు వచ్చి అమాయక ఆదివాసి గిరిజనులను భయభ్రాంతులకు గురిచేస్తూ ప్రాణాలు తీయడం క్రూరమైన చర్య అన్నారు. ప్రజలు ఎవరూ కూడా వారిని నమ్మకూడదని, గ్రామాలలో యువత బాగా చదువుకొని మంచి ఉద్యోగాలలో చేరి ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్, వెంకట్రాములు, వీరన్న, చంద్రశేఖర్, డిఎస్పీ సదయ్య, ఎస్సై రమాదేవి, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకొని శాస్త్రవేత్తలు కావాలి

**- జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు సభలో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు**

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 26, ప్రభాతవార్త:*

సమాజంలో విద్యార్థినీ విద్యార్థులు సైన్సు పట్ల అవగాహన పెంచుకొని శాస్త్రవేత్తలుగా తయారు కావాలని విద్యారంగానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో రెండు




రోజుల పాటు జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్సీ నర్సింహారెడ్డి, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్‌తో కలిసి ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో, పట్టుదలతో చదువుకొని అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యా రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారని గతంలో హాస్టల్, పాఠశాలలో పౌష్టికాహారమైన భోజనం, మౌళిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడేవారని గుర్తు చేశారు. ఇప్పుడు అలాంటివేమి లేకుండా ప్రభుత్వం ఆ దిశగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎండీ అబ్దుల్ హై, కళాశాల ప్రిన్సిపల్ రూపాదేవి, డా॥ సీతామహాలక్ష్మి, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, మందుల శ్రీరాములు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# ఈ నెల 30న వాహనాల వేలం

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్**

*మహబూబాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త:*

జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్‌లో ఎలాంటి అనుమతులు లేనివిధంగా ఉన్న వాహనాలను ఈ నెల 30న మధ్యాహ్నం 2:30 ని॥లకు జిల్లా పోలీస్ కార్యాలయంలో వేలం వేస్తున్నట్లు జిల్లా పోలీస్ అధికారి శరత్ చంద్రపవార్ శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. వివిధ సంఘటనలలో పట్టుబడి కేసు నమోదైన యాభై వాహనాలను జిల్లా పోలీస్ కార్యాలయంలో భద్రపరిచినట్లు, అలాగే ఎవరికీ సంబంధం లేని వాహనాలుగా గుర్తించడం జరిగిందని, కమిటీ అధికారుల సమక్షంలోనే వేలం పాట వేయడం జరుగుతుందన్నారు. పూర్తి సమాచారం కోసం సెల్ నెం.94410 37994, 94929 22964ని సంప్రదించాలని కోరారు.



# రాజ్యాంగంపై అవగాహాణ కలిగి ఉండాలి

**నెల్లికుదురు,నవంబర్ 26,ప్రభాతవార్త**

రాజ్యాంగంపై ప్రతి ఒక్కరు అవగాహాణ కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని జాతీయ మానవహక్కుల న్యాయసేవా సంఘం జిల్లా అధ్యక్షులు మంగళపల్లి హుస్సెన్ పిలుపునిచ్చారు.శనివారం జాతీయ మానవహక్కుల న్యాయసేవా సంఘం నెల్లికుదురు

మండల కమిటీ ఆధ్వర్యంలో భారత రాజ్యంగం ఆమలులోకి వచ్చిన రోజు నవంబర్ 26ను పురష్కరించుకుని మండలం కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....ప్రపంచ దేశాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన బాబా సాహేబ్ అంబేద్కర్ అశయాలు,అలోచనలు ప్రతి పౌరుడు రాజ్యాంగం చదువాలి,చదివించాల్సిన అసవరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షులు వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షులు ప్రభాకర్,పిఏసిఎస్ డైరెక్టర్ బాలునాయక్,నాయకులు జిలుకర యాలాద్రీ,మాచర్ల శ్రీనివాస్,వివిద కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**పెద్దవంగరలో.....**

పెద్దవంగర : భారత రాజ్యాంగం దినోత్సవని పురష్కరించుకొని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రాహాన్ని దళత విద్యార్థి సంఘాలు,దళిత సంఘాలు,గిరిజన సంఘాలతోపాటు ప్రజాప్రతినిధులు పూలమాలాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజలందరికి న్యాయం ,స్వేచ్చ సమానత్వం అందిస్తూ రూపోందించబడిన ఘనమైన రాజ్యాంగం భారత రాజ్యాంగం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జై భారత్ ఎస్సి పోరాట వేదిక జిల్లా అధ్యక్షుడు వెలిశాల శ్యామ్, ఎల్హెచ్పిఎస్ మండల అధ్యక్షుడు బాలాజీ నాయక్,ఎల్హెచ్పిఎస్ రాష్ట్ర నాయకులు రవినాయక్, తెరాస పార్టి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిలుక భిక్షపతి,ప్రధాన కార్యదర్శి ఉపేందర్,బిసి సెల్ అధ్యక్షుడు బండారి వెంకన్న,సోసైటి డైరెక్టర్ అనపురం రవి,బిఎస్పీ మండల కన్వీనర్,రాంపాక కిరణ్,మాజీ సర్పంచ్ వెంకన్న నాయక్,మాజీ ఎంపిటిసి దంతాలపల్లి రవి,నాయకులు చిలుక టైటస్,ప్రశాంత్,సిద్ధు,సంపత్,పాల్గోన్నారు.



## టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

**కొత్తగూడ నవంబర్ 26 ప్రబాతవార్త**





టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నికను నిర్వహిచారు.అధ్యక్షులు తుర్స శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి వజ్జ సుభాష్ ,కార్యవర్గ సభ్యులుగా ఉపాధ్య క్షులు దారావత్ మోహా న్లాల్,ఈ జయసుద, కోశాధికారిగా ఈ నారాయణ, చంద్రకళ, సహాయ కార్యదర్శు లుగా ఎస్ సుబ్బారావు ,లలి తాదేవి ,నర్సింహరావు,జె శివక్రిష్ణ,బి శ్రీకళ,బి శృతి,ఆడిట్ కన్వీనర్గా పి రాంచందర్,ఎం హరినాధ్, జిల్లా కార్యదర్శులుగా ఎం వీరస్వామి,వి కిషిందర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మల్కం వీరస్వామి,పున్నం కొమురయ్యలు తెలిపారు.

## ఆర్టీసి బస్సును డీకోట్టిన టూవిల్లర్ ఉపాధ్యాయునికి గాయాలు

**కొత్తగూడ నవంబర్ 26 ప్రభాతవార్త**

ఆర్టీసి బస్సును టీ కొట్టిన టూవిల్లరు ఉపాధ్యాయుడు రాజ్కుమార్కు గాయాలు అయిన సంఘటన మండలంలోని నర్సంపేటకు వెళ్లే గువ్వబోడు వద్ద చోటుచేసుకుంది.సంఘటన స్థలంలో బాటసారులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి,రాజ్కుమార్ ఉపాధ్యాయుడు కొత్తగూడ మండలంలోని ఓటాయి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో విధులు నిర్వహించుకొని తిరుగు ప్రయాణంలో నర్సంపేట నుండి కోనాపురం వెళ్లే ఆర్టీసి బస్సును గువ్వల బోడు వద్ద డీ కొట్టడంతో ఉపాద్యాయుడి కాలు విరిగింది.అతన్ని నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## అభివృద్ధిని ఓర్వలేకనే నిరాదరణ ఆరోపణలు

### -సర్పంచ్ బానోతు వెంకట్నాయక్

**రఘునాథపల్లి, నవంబరు26 ప్రభాతవార్త :**

తెలంగాణ వస్తే గిరినులకు మంచిరోజులు వస్తాయని నూతన గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్కు దక్కుతుందని సర్పంచ్ బానోత్ వెంకన్న నాయక్ అన్నారు. శనివారం మండలంలోని గిద్దబండతండాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్పంచ్ వెంకన్న మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటుచేసిన గ్రామపంచాయతీ గిద్దబండతండా అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుంటే అభివృద్ధిని చూసి ఓర్వలేక నిరాధారణమైన ఆరోపణ చేస్తున్నారని వారు ఆవేదనవ్యక్తం చేశారు. ఇప్పటికైనా గ్రామ అభివృద్ధికి సహకరించాలని లేకపోతే ప్రజలు చెబుతారని వారు హెచ్చరించారు. ఆరోపణలు నిరూపిస్తే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పై దిరవాత్ లచ్చిరాంనాయక్, టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ధరావత్ గణేష్నాయక్, వార్డుసభ్యులు బానోతు బిక్కునాయక్, నాయకులు గోపినాయక్, అరున్నాయక్, రంజిత్నాయక్, గణేష్నాయక్ పాల్గొన్నారు.



## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**జనగామ టౌన్, నవంబరు26 ప్రభాతవార్త :**

బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు బీఆర్.అంబేద్కర్ రాజ్యాంగం రచించారని, ఆయన ఆశయ సాధనలు కొనసాగించాలని మున్సిపల్ చైర్పర్సన్ పోకల జమున లింగయ్య అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శనివారం జనగామ మున్సిపల్ కార్యాలయంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చిత్రపటానికి మున్సిపల్ చైర్పర్సన్ పోకల జమున లింగయ్య, కమిషనర్ జె.రజిత పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగంపట్ల ఆయన ఆశయ సాధనలు కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**-రఘునాథపల్లిలో..:**

మండలంలోని వివిధ గ్రామాలతోపాటు వెల్దిగ్రామంలోగ్రామ సర్పంచ్ కొయ్యడ మల్లేశ్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి ధృఢమైన లిఖిత భారత రాజ్యాంగాన్ని అందించిన భారతరత్న అంబేద్కర్ అని కొనియాడారు. భారతరాజ్యాంగ దినోత్సవ పండగను జరుపుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉందనిఆయన అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయిబాబు, ఉపసర్పంచ్ సింగిరెడ్డి తిరుమల్రెడ్డి, వార్డుసభ్యులు దర్శనాల రవి, పెద్దగోని రాజు,కావటినాగరాజు, నీలమంజుల, పెండ్లి లావణ్య, నూనె ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## ద్వీచక్ర వాహానం చెట్టును ఢీకొట్టి వ్యక్తి మృతి

**నెల్లికుదురు,నవంబర్ 26,ప్రభాతవార్త**

ప్రమాధవశాత్తు ద్వీచక్రవాహాణం చెట్టును ఢీకొట్టగా మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన వలబోజు రంజిత్ (33) అక్కడిక్కడే మృతి చెందినట్లు స్ధానిక ఎస్సై పత్తిపాక జితేందర్ తెలిపారు.శనివారం విలేకరులతో మాట్లాడుతూ...మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన మృతుడు రంజిత్ వృత్తి మెకానిక్ శుక్రవారం రాత్రి తొర్రూరు నుండి రాత్రి 11గంటల సమయంలో తన ఇంటికి చిన్ననాగారంనకు వెళ్తున్న క్రమంలో మండలంలోని నైనాల క్రాస్ పరిసర ప్రదేశంలో వాహానం అదుపుతప్పి చెట్టుకు ఢీకొట్టడంతో అక్కడిక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.మృతుని తల్లి అనసూర్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగ ఫలాలు

**దంతాలపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త**

ఆనాడు బ్రిటిష్ పాలనలో ఉన్న భారతదేశానికి విముక్తి చేయడం కోసం భారత రాజ్యాంగాన్ని నిర్మించిన డా॥ బిఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన గొప్ప వ్యక్తి అని డిప్యూటీ తహాశీల్దారు శివాణి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహాశీల్దారు కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అలాగే అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుశ్మిత, ఉపసర్పంచ్ బొల్లు శిరీష, ఎంపీటీసీ యాకయ్య, ఎస్సై జగదీష్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు. బాలాజీ వార్త

## ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోవాలి

**తొర్రూరు, నవంబర్ 26, ప్రభాతవార్త**

ప్రత్యేక ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోవాలని తహాశీల్దార్ రాఘవరెడ్డి శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. మండలంలోని యువతీ యువకులు జనవరి 1, 2023 నాటికి 18 సం॥లు నిండిన వారు మీ దగ్గరలోని పోలింగ్ కేంద్రాల వద్ద నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రతి రాజకీయ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, వయోజనులు వందశాతం ఓటరు నమోదుకు సహకరించాలని కోరారు.

## సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపిన దళిత నాయకుడు

**ఏటూర్నాగారం, నవంబర్ 26, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని దళిత సేవా సంఘం రాష్ట్ర నాయకుడు తిప్పనపల్లి సుదర్శన్ పోడు భూములకు హక్కు పత్రాలు మంజూరు చేయాలంటూ వినూత్నంగా సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపారు. శనివారం స్థానిక బస్టాండ్ సమీపంలోగల సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసుల సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి పోడు వ్యవసాయం చేస్తున్న రైతులకు ప్రభుత్వం హక్కు పత్రాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తూ హరితహారం పేరిట ప్రభుత్వం పోడు రైతుల భూములు లాక్కుంటుందని ఆవేధన వ్యక్తం చేశారు. వెంటనే రైతులకు హక్కు పత్రాలు కల్పించాలని, అలాగే గోదావరి వరద ముంపు బాధితులకు ప్రభుత్వం ఇంటి స్థలాలు కేటాయించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.






## హక్కులతో పాటు భాధ్యతలను కలిగిఉండాలి

**కేసముద్రం, నవంబర్ 26, ప్రభాతవార్త**

రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హకు ్కలను అనుభవించడమే కాకుండా ప్రతి ఒక్కరు భాధ్యతలను కూడా కలిగిఉండాలని కేసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అజీజ్‌బేగ్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేడ్కర్ చిత్రపటానికి ప్రిన్సిపాల్, అద్యాపకబృందం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం నవంబర్ 26న అంబేడ్కర్ జయంతిని రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకోవాలని కేంద్రం ప్రభుత్వం నిర్ణయించిన క్రమంలో అంతటా ఈ వేడుకలు జరుపుకుంటున్నారన్నారు. దేశంలోని అన్ని వర్గాల ప్రయోజనాలను రక్షించాలనే దృక్పథం భారత రాజ్యాంగంలో కనిపిస్తుందన్నారు. ఇలాంటి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రధానంగా విద్యార్థులు తమ భాధ్యతలను గుర్తెరిగి వ్యవహిరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి కృష్ణప్రసాద్, అద్యాపకులు రమేష్, వెంకటగిరి, రాజు, బాబు, సంతోష్, కొమ్మాలు, వీరన్న, బాలకృష్ణ, జ్యోతి, రాజశేఖర్, మధు, తాజుద్దీన్, వేణు పాల్గొన్నారు.



## బెంచీలు బహుకరించిన పూర్వ విద్యార్థులు

**కేసముద్రం, నవంబర్ 26, ప్రభాతవార్త**

మండలంలోని ఇనుగుర్తి గ్రామ హైస్కూల్‌కు చెందిన పూర్వ విద్యార్థులు 25 బెంచీలను బహుకరించారు. ఈ పాఠశాలకు చెందిన 1986-87 ఎస్‌ఎస్‌సి బ్యాచ్ విద్యార్థులు తమ స్వంత ఖర్చుతో రూ॥75 వేలు వెచ్చించి ఖరీదు చేసిన బెంచీలను గ్రామంలోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసారు. ప్రభుత్వ ఆసుపత్రి, గ్రామ పంచాయతి, చావడి, బస్టాండ్ సెంటర్‌లో ప్రజల సౌకర్యం కొరకు ఏర్పాటు చేసారు. మిత్రబృందం కన్వీనర్లు గంజి శ్రీనివాస్‌రెడ్డి, ఒద్దిరాజు చంద్రప్రకాష్‌ల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దార్ల రాంమూర్తి కూడా పాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఇకముందు కూడా తమ సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని, గ్రామంలో ప్రజల అవసరాలు తీర్చేందుకు తోడప్పడుతామని అన్నారు. బెంచీల వితరణ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కన్న సాంబయ్య, శ్రీరాములు, దేవేందర్, వెంకటేశ్వర్లు, రమేష్, విజయ్, శ్యామ్, ఉమ, భారతి పాల్గొన్నారు.



## వ్యవసాయరంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**కేసముద్రం, నవంబర్ 26, ప్రభాతవార్త**

రాష్ట్రంలో వ్యవసాయరంగ అభివృద్ధికి టిఆర్‌ఎస్ ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నదని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని కల్వల గ్రామానికి చెందిన గంట దామోదర్‌రెడ్డి ఆర్గానిక్ పద్దతిలో సాగు చేస్తున్న వేరుశనగ, పసుపు పంటలను ఎమ్మెల్యే శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటున్నదన్నారు. రైతులు తమ పంటల్లో రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని, సే ంద్రీయ విధానం ద్వారా సాగు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెలే ్య సతీమణి సీతామహాలక్ష్మి, టిఆర్‌ఎస్ నాయకులు నీలం దుర్గేష్, మోడం రవీందర్‌గౌడ్, లింగాల పిచ్చయ్య, కమటం శ్రీనివాస్, సట్ల వెంకన్న, యనమల ప్రభాకర్, రడం శ్రీనివాస్ పాల్గొన్నారు.



## పత్తి దుకాణంలో చోరీ

**గూడూరు, నవంబర్ 26, ప్రభాతవార్త**

పట్టణంలోని మహబూబాద్ రోడ్డులో నిర్వహిస్తున్న ఓ పత్తి దుకాణంలో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. షాపు షట్టర్ తాళాలు పగులగొట్టిన దొంగలు అందులో ఉన్న రూ.1.20 లక్షలు అపహరించుకుపోయారు. దుకాణంలో పని చేసే వ్యక్తి శ్రీనివాస్ శనివారం ఉదయం యదావిధిగా షాపు తెరిచేందుకు వచ్చిన సమయంలో షెట్టర్ ధ ్వంసం చేసి ఉన్నట్లు గుర్తించి యజమానులకు సమాచారమిచ్చాడు. వెంటనే దుకాణం వద్దకు చేరుకున్న యజమానులు గదిలో పరిశీలించగా టేబుల్ సొరుగులో దాచి ఉంచిన నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. చోరీ సంఘటనపై పోలీసులకు సమాచారమివ్వడంతో ఎస్ఐ దిలీప్ తన సిబ్బందితో అక్కడికి వెళ్లి పరిశీలించారు. కాగా పత్తిషాపు యజమాని గాదె సత్తిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ దిలీప్ తెలిపారు.



## టిడబ్ల్యు డిడిపై ఆరోపణలు అర్థరహితం

**గూడూరు, నవంబర్ 26, ప్రభాతవార్త**

గిరిజన సంక్షేమశాఖ డిడి మంకిడి ఎ ర్రయ్యపై కొంతమంది చేస్తున్న ఆరోపణలు అర్థరహితం, అవాస్తవమని ఆదివాసీ సంక్షేమ పరిషత్ గూడూరు మండలశాఖ అధ్యక్షుడు దారం సాంబరాజు అన్నారు. వారం రోజులుగా కొంతమంది సంఘాల నాయకులు పని గట్టుకొని అధికారిపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. డిడిపై చర్యలు తీసుకోవాలని, ఆ పదవి నుండి తప్పించాలని గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌కు ఫిర్యాదు చేయడం ఆదివాసీ అధికారిపై చూపతున్న వివక్షకు తార్కాణమన్నారు. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించే విధులు నిర్వహిస్తున్న అధికారిపై అసత్యపు ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు.

## రేపల్లెవాడలో అంబేడ్కర్‌కు నివాళి

**గంగారం, నవంబర్ 26, ప్రభాతవార్త**

మండలంలోని రేపల్లెవాడ గిరిజన ప్రాథమిక పాఠశాలలో శనివారం రాజ్యంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ముడిగ రాంచందర్, బెజ్జారి వెంకటేశ్వర్లు, విద్యార్థ్ ులు పాల్గొన్నారు.



## విద్యుత్ మోటార్ల దొంగల అరెస్టు

**కేసముద్రం, నవంబర్ 26, ప్రభాతవార్త**

మండలంలోని వివిధ గ్రామాలలో విద్యుత్ మోటార్ల దొంగతనానికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులను శనివారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. పలు గ్రామాల్లో ఐదు విద్యుత్ మోటార్లు చోరీకి గురికాగా బాధితుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందన్నారు. కాగా శనివారం మండలంలోని బిచ్యానా యక తండా క్రాస్‌రోడ్డు వద్ద ఓ ఆటోలో మోటార్లను తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందని, చోరీకి పాల్పడిన వరంగల్ జిల్లా ఖానాపురం మండల కేంద్రానికి చెందిన ఎండి తస్లీ ్లం పాషా, పెద్దవంగరకు చెందిన దుంపల రాజు, కురవి మండలం మల్యాల శివారు మేఘ్యతండాకు చెందిన భానోతు శ్రీనులను అరెస్టు చేసి మోటార్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## అగ్నిప్రమాద బాధితుడి బియ్యం అందజేత

**గూడూరు, నవంబర్ 26, ప్రభాతవార్త**

మండలంలోని గుండెంగ శివారు గన ్యచ క్రుతండాలో అగ్ని ప్రమాదంలో పూరి గుడెసెను కోల్పోయిన బానోతు దేశ్య కుటుంబ సభ్యులను గ్రామ సర్పంచ్ రవిసింగ్ రాథోడ్ పరామర్శించారు. ఈమేరకు ఆ కుటుంబానికి తక్ష ణ సాయంగా 50 కెజీల బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మల్లయ్య, భాస్కర్, శరత్‌బాబు, పూల్‌సింగ్, కిషన్, హనుమ పాల్గొన్నారు.

## 3న మండల సమావేశం

**గూడూరు, నవంబర్ 26, ప్రభాతవార్త**

మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని డిసెంబర్ 3న నిర్వహించేందుకు నిర్ణయించినట్లు ఎంపిడిఓ విజయలక్ష్మి తెలిపారు. ఎంపిపి సుజాత అధ్యక్షతన ఆరోజు ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో మండల సభ నిర్వహించడం జరుగుతుందని, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## భవన నిర్మాణ కార్మికు సమస్యలు పరిష్కరించాలి

**కొత్తగూడ నవంబర్ 26 ప్రభాతవార్త**

భవన నిర్మాణ కార్మికులు ఎదురుకుంటున్న సమస్యలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కుంట ఉపేందర్‌డిమాండ్ చేశారు.శనివారం మండల కేంద్రంలో శ్రీ ముసలమ్మ భవన నిర్మాణ కార్మికుల సంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగాఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల పోరాటం సాధించుకున్న 1996 కేంద్ర చట్టం,1979 వలస కార్మికుల చట్టానికి బీజేపి ప్రభుత్వం సవరణలుచేస్తూ బలహీనపరుస్తుందని దీంతో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు.కేంద్ర చట్టం వలసకార్మిక చట్టాలను పకడ్బందిగా అమలు చేయాలనికార్మిక సంఘాల బాగస్వామ్యంతో సంక్షేమ బోర్డు సలహామండలి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రాలలో అడ్డ స్థలాలు రేకుల షెడ్లు, మరుగుదొడ్లు నిర్మించాలని అన్నారు.సంక్షమ బోర్డు లేదా బ్యాంక్‌ల నుండి నిర్మాణరంగ యంత్రాలు ,సామాగ్రి కొనుగోలుకు వడ్డీ లేని ఋణాలు ఇవ్వాలని అన్నారు. 55సంవత్సరాలపై పడిన కార్మికులకు నెలకు రూ.6000 పించన్,పిల్లల చదువులకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలని అన్నారు.ప్రమాధంలో మృతి చెందిన వర్కర్లకు పదిలక్షలుసహజ మరణానికి 5 లక్షలు, వివాహ,ప్ర పసూతికి సహాయంగా లక్ష రూపాయలు అందించాలని అన్నారు. కార్పెంట ర్లకు సబ్సిడిపై కలప అందించాలని కార్మిక శాఖలోఖాళీ పోస్టులు బర్తీచేయా లని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో భవన నిర్మాణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గారె కోటేశ్వర్‌రావు,జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కొండ ఉప్పల య్య, తాడబోయిన శ్రీశైలం,జిల్లా నాయకులు ఎండీ యాకూబ్, మండల అధ్యక్ష కార్యదర్శులు తమ్మిశెట్టి ప్రసాద్,యాకయ్య,మండల నాయకులు బత్తుల



# త్వరితగతిన భూసేకరణ పూర్తి చేయాలి

**రైతులు సహకరిస్తే ఆరునెలల్లో చెరువులు మత్తడిపోసేలా చర్యలు**

**మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

**పాలకుర్తి, నవంబరు26 ప్రభాతవార్త :**
దేవాదుల కాల్వల నిర్మాణంకోసం రైతులు సహకరిస్తే భూసేకరణ పూర్తిచేసి త్వరలోనే చెరువులన్నీ మత్తడి పోసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని బిక్యానాయక్ పెద్దతండా (మల్లంపల్లి) గ్రామంలో జె.చొక్కారావు దేవాదుల ప్రాజెక్టు పనుల పురోగతిపై రైతులకు అవగాహన సమావేశం ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్యతో కలిసి ముఖ్యఅతిథిగా మంత్రి హాజరై మాట్లాడారు. నియోజకవర్గంలోని పాలకుర్తి, పెద్దవంగర,రాయపర్తి మండలాల్లో దేవాదుల కాల్వలు తవ్వడానికి భూసేకరణ చేయనున్నట్లు పేర్కొన్నారు. కొడాపురంలో 136మంది రైతులు49ఎకరాలు, వావిలలో 98రైతులు 83ఎకరాలు, మల్లంపల్లిలో 93మంది రైతులు 69ఎకరాలు, గంట్లకుంటలో 51మందిరైతులు 10ఎకరాలు, పోచంపల్లిలో 102మంది రైతులు 20ఎకరాలు, రేగులలో 54మంది రైతులు 36ఎకరాల వనయవసాయ భూమిని భూసేకరణ చేయనున్నట్లు తెలిపారు. దేవాదుల ప్రాజెక్టుకోసం భూమిని సేకరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన మార్కెట్ ధర మాత్రమే ఇస్తుందని అన్నారు. ఈ నియోజకవర్గంలో వ్యవసాయ భూములన్నీ పచ్చని పంటలతో కళకళలాడేందుకు సీఎం కేసీఆర్ విశేష కృషి చేస్తున్నారని స్పష్టం చేశారు. గత ఎన్నికల ముందు నియోజకవర్గంలోని చెరువులన్నింటిని గోదావరి



జలాలతోనింపుతానని ప్రజలకు హామీ ఇచ్చానన్నారు. 20ఏళ్ల క్రితం పాలకుర్తి, చెన్నూరు, ఉప్పుగల్లు రిజర్వాయర్ల నిర్మాణంకోసం టెండర్లు వేసిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లనే పనుల్లోజాప్యం జరిగిందని గుర్తుచేశారు. ఐతే గత ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో పనుల్లో జాప్యంజరిగిందని అన్నారు. ఉప్పుగల్లు రిజర్వాయర్ నుంచి 21కిలోమీటర్లకు గాను ఇంకా నాలుగు కిలోమీటర్లు దూరం వరకు కాల్వల నిర్మాణంకోసం రైతులు భూసేకరణ చేయనున్నట్లు తెలిపారు. దీనికి రైతులు సహకరిస్తే త్వరితగతిన పనులుపూర్తి చేసి నీరు రప్పించి చెరువులు పింపుతానని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆరన వ్యవసాయ భూములు పచ్చని పంటలతో సస్యశ్యామలంగా మారాయని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, దేవాదుల ఎస్ఈ సుధాకర్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్, తొర్రూరు ఆర్డీవోలు కృష్ణవేణి, రమేష్, సీతారాంనాయక్, సర్పంచ్ వాలునాయక్, జడ్పీటీసీ శ్రీనివాసరావు, డీఈ శ్రీకాంత్, మండల అధ్యక్షుడు నవీన్, మాజీ జడ్పీటీసీ పార్వతి వాసునాయక్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైకుంఠం పేరుతో శఠగోపం

**రఘునాథపల్లి, నవంబరు26 ప్రభాతవార్త :**
మండలకేంద్రంలో కొందరు యధేచ్ఛగా ఫామ్ ల్యాండ్ వ్యాపారం - ప్రభుత్వ నిబంధనలు యధేచ్ఛగా ఉల్లంఘన, ఫామ్ ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేయమని ఒకవైపు అధికారులు చెబుతున్నా ఎకరాలకు ఎకరాలు చూపిస్తు ఫాంల్యాండ్ వ్యాపారం కొనసాగిస్తున్నారు. రియల్ఎస్టేట్ వ్యాపారులు నిబంధనలు ఉల్లంఘిస్తూ మండలంలోని దాదాపు అన్ని గ్రామపంచాయతీ పరిధిలోని అశ్వరావుపల్లి, జాఫర్‌గూడెం, ఖిలాషాపురం, మేకలగట్టు, మండేలగూడెం, గిద్దబండతండా నిబంధనలకు విరుద్ధంగా గుట్టలను తవ్వేస్తున్నారు. రియల్ వ్యాపారులు కొందరు కొన్ని ఎకరాలు కొని బ్రోచర్‌లో ఉన్న వ్యవసాయ భూములను ఇరవై, ముప్పైలక్షలకు ఎకరం చొప్పున కొనుగోలు చేసి ఆ భూమిని చదును చేసి అందులో నాలుగు పండ్లచెట్లు, కొబ్బరిచెట్లు నాటిస్తూ బ్రోచర్‌మీద పార్కులు, కమ్యునిటిహాల్, స్విమింగ్‌హాల్, గెస్ట్‌హౌజ్ అంటు అటుహైదరాబాద్, హన్మకొండ జాతీయ రహదారికి సమీపంలో అని చూపిస్తూ గుంటకు ఆరులక్షల చొప్పున రేటును ఫిక్స్‌చేసి మరీ అమ్మకాలు చేస్తూ తెలియని అమాయక ప్రజలకు అంటగడుతున్నారు. ఆదివారం అయ్యిందంటే చాలు కార్లలో ఎక్కడెక్కడినుంచో తీసుకవచ్చి మరీ అంటగడుతున్నారు.

రియల్‌ఏస్టేట్ ఈ ఫామ్ ల్యాండ్ వ్యాపారులు తెలివిగా ఇతరుల నమ్మకాన్ని అడ్డంపెట్టుకుని మార్కెటింగ్ టీమ్‌ను ఏర్పాటు చేసుకుని తమ వెంచర్ ఆ స్థలాన్ని భూలోక వైకుంఠం అంటూ ప్రచారం చేసుకుని అమాయకులను మోసం చేస్తూ వారిని ఆర్థికంగా దెబ్బతీస్తున్నారు. ఫామ్ ల్యాండ్ చేసిన భూమిని అసలు గుంట చొప్పున రిజిస్ట్రేషన్ చేయమని ఓవైపు అధికారులు చెబుతుంటే మరోవైపు రియల్ ఎస్టేట్ వ్యాపారులు మాత్రం ఇండ్లను కేటాయిస్తు కోట్లు గడిస్తున్నారు.

తీరా రిజిస్ట్రేషన్ దగ్గరకు వెళ్లేసరికి అధికారులు ఫామ్‌రిజిస్ట్రేషన్ చేయమని చెప్పేసరికి రియల్‌ఎస్టేట్ వ్యాపారుల అసలురంగు బయటపడే సరికి కొన్నవాళ్లు నిలదీస్తే బెదిరింపులు కోరుతున్నారు. లేకపోతే రిజిస్ట్రేషన్ అవుతుందని, ఇలా భూములు నాలుగు కొని డబ్బులతో ఫాంల్యాండ్‌పేరుతో అమాయక ప్రజలను మోసం చేసి కోట్లు కూడగట్టుకోవచ్చుననుకునే రియల్‌ఎస్టేట్ వ్యాపారులకు అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత సంబంధిత రెవెన్యూ, పంచాయతీ, మైనింగ్, ఫారెస్ట్ అధికారులదన్నారు. ఇప్పటికైనా స్పందించి ల్యాండ్‌ను ఫాంల్యాండ్ పేరుతో మండలంలో జరుగుతున్న అక్రమ వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని, మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు ఎంతోమంది అమాయక ప్రజలు మోసానికి గురయ్యే అవకాశం ఉందని వారన్నారు.





# కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**జిల్లా కలెక్టర్ కె. శశాంక**

**కురవి, నవంబర్ 26, ప్రభాతవార్త:**
మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. శశాంక శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతు పండించిన పంటను పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ధాన్యం యొక్క తేమ శాతాన్ని పరిశీలించి రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తాలు తేమ లేకుండా శుభ్రపరిచి నిబంధనలు పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేయాలని ఐకెపి సూచించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల వద్ద విద్యుత్ సరఫరా చేయాలని అధికారులను సూచించారు. మండలాధికారులు క్షేత్ర స్థాయిలో కొనుగోలు కేంద్రాలను నిరంతరం పరిశీలించాలన్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని ఆరబెట్టి తేమ శాతం తక్కువ ఉన్న అనంతరమే కొనుగోలు కేంద్రాలకు తరలించాలన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాలకు తరలించాలని కొనుగోలు కేంద్రాల వద్ద ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించనట్లైతే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో సన్యాసయ్య, సివిల్ సప్లై అధికారి కృష్ణవేణి, నర్సింగరావు, తహశీల్దారు ఇమ్మాన్యుయల్, ఎంపీడీవో సరస్వతి, మండల వ్యవసాయాధికారి మంజూఖాన్, ఏపిఎం కిరణ్ కుమార్, సిసి సులోచన, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలందరూ కలిసి ఉండాలని చెప్పిందే రాజ్యాంగం

**జిల్లా కలెక్టర్ కె. శశాంక**



**మహబూబాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త:**
భిన్న జాతులు, మతాలు, కులాలు, విభిన్న సంస్కృతులు ఉన్న భారతదేశంలో ప్రజలందరూ కలిసి ఉండాలని చెప్పిందే భారత రాజ్యాంగమని జిల్లా కలెక్టర్ కె. శశాంక తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో భారతరాజ్యాంగ దినోత్సవ సందర్భంగా డా॥ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 26, 1949న భారత రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకురావాలని మేధావుల వర్గం కమిటీగా నియమితులైన డా॥ బిఆర్ అంబేద్కర్‌ను చైర్మన్‌గా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఆ మహానుభావుని నేతృత్వంలో రూపొందించిన భారత రాజ్యాంగ పీఠిక సర్వ మతాలకు సమ్మేళనంగా నిలిచిందన్నారు. 1950 జనవరి 26 నుండి అమలులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కొమురయ్య, కలెక్టర్ కార్యాలయ ఏవో సన్నిదానం వెంకట రమణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ఔన్నత్యం గొప్పది : పీవో అంకిత్

**రాజ్యాంగ దినోత్సవ వేడుకలలో రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞ**

**ఏటూర్‌నాగారం, నవంబర్ 26, ప్రభాతవార్త:**



స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో శనివారం 73వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో అంకిత్ వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో కలిసి భారత రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పీవో అంకిత్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ ఔన్నత్యం చాలా గొప్పదని కొనియాడారు. భారత రాజ్యాంగం ప్రజల ప్రయోజనాల కోసం రూపొందించబడిందన్నారు. భారత దేశాన్ని సర్వ సత్తాక , సామ్యవాద లౌకిక ప్రజా స్వామ్యం, గణతంత్ర రాజ్యంగా జాతి సమైఖ్యత సౌబ్రతృత్యాన్ని పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో దామోదర్ స్వామి,ఎస్ఓ రాజ్ కుమార్, జేఏఎస్ఏ భారతి, ట్రైబల్ వెల్ఫేర్ డిఇ నవీన్ కుమార్, ఏఇ ఆబీద్ ఖాన్, ఎకౌంట్స్ మేనేజర్ నర్సింగ్, అనీల్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటరు జాబితా రూపకల్పనలో అప్రమత్తంగా ఉండాలి

**ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రంను పరిశీలించిన కలెక్టర్**

**భూపాలపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త**
జిల్లాలో ఓటరు జాబితాను ఎలాంటి చిన్న పొరపాటు సైతం జరగకుండా అప్రమత్తంగా తయారు చేయాలని కమీషన్ నిభందనలను తప్పకుండా పాటించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. శనివారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన ఓటరు నమోదు చేసుకున్న ధరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి స్థానికులకు 18 సంవత్సరాలు నిండిన వారికి జాబితాలో చోటు కల్పించాలని సూచించారు. ఆన్‌లైన్‌లో వచ్చే ధరఖాస్తులను సైతం క్షేత్ర స్థాయిలో బూత్ అధికారులు పరిశీలన చేసిన అనంతరం అవకాశం కల్పించాలన్నారు. తుది ఓటరు జాబితా ప్రచురణకు ముందు ఒకటికి రెండు సార్లు ఫోటోలు, పేర్లు, ఇతర వివరాలను బూత్ స్థాయి అధికారులు సరిచూసుకొని పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రముఖుల, విఐపి, ప్రజాప్రతినిధుల ఓటు వివరాలను చెక్ చేయాలన్నారు. ఓటరు జాబితాలో పేర్ల తొలగింపు ఎన్నికల కమీషన్ నిభందనల మేరకు జరగాలని, దివ్యాంగుల ఓటర్ల వివరాలు చిరునామాతో మ్యాప్ చేసి పెట్టుకోవాలని, ఇందు కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట భూపాలపల్లి తహసీల్దార్ ఎండి ఇక్బాల్ పాల్గొన్నారు.

